ప్రజాశక్తి

బుధవారం 6 మార్చి 2024   8 పేజీలు





ప్రకాశం   బాపట్ల

నేడు వెలిగొండ ప్రారంభం

- జాతికి అంకితం చేయనున్న సిఎం జగన్మోహన్‌రెడ్డి
- ఏర్పాట్లను పరిశీలించిన చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, అధికారులు



ప్రాజెక్టు వద్ద సిఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలిస్తున్న చెవిరెడ్డి, తాటిపర్తి

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్ రెడ్డి వెలుగొండ ప్రాజెక్టును ప్రారంభించి.. జాతికి అంకితం చేసేందుకు బుధవారం రానున్నారు. ఈ నేపథ్యంలో ముందస్తుగా అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను వైసీపీ ఒంగోలు పార్లమెంట్ సమన్వయకర్త చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, వైపాలెం సమన్వయకర్త తాటిపర్తి చంద్రశేఖర్, వైసీపీ నాయకులు, అధికారులతో కలిసి మంగళవారం పరిశీలించారు. సిఎం జగన్ ప్రారంభించబోయే పైలాన్, తదితర వాటిని పరిశీలించారు. అధికారులతో పలు విషయాలు చర్చించారు. ఉదయం 9:40 గంటలకు పెద్దదోర్నాల మండలంలోని ఎగువచెర్లోపల్లికి చేరుకుంటారు. 10:30 నుంచి 10:40 వరకు ▶ 2లో

బ్యాంకులో నకిలీ బంగారం

అప్రైజర్ చేతివాటం

▶ మొయిన్ 3లో

కొమ్మమూరు కాలువకు నీరివ్వాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి గంగయ్య

ప్రజాశక్తి-చీరాల

మిచౌంగ్ తుపాను నేపథ్యంలో వర్షం, వరదల వల్ల తీవ్రంగా నష్టపోయిన కారంచేడు మండలంలోని స్వర్ణ పాలెం, కేశవరపాడు, స్వర్ణ, తిమర్తపాడు తదితర గ్రామాల మిర్చి రైతుల పంట పొలాలకు నీరు విడుదల చేసి.. ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్.గంగయ్య, నాయకులు ఎన్.బాబూరావు, కొండయ్య, వసంతరావు మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు. తుపాను వల్ల నష్టపోయి తిరిగి మెట్ట పంటలు వేసుకున్నారన్నారు. ప్రస్తుతం కొమ్మమూరు కాలువకు నీరు రాకపోవడం.. ఎండలు తీవ్రంగా ఉండటంతో మిర్చి, పొగాకు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఏర్పడిందన్నారు. నీరు లేక ఎండిపోతున్నాయని చెప్పారు. ఒకసారి మిచౌంగ్ వల్ల నష్టపోయిన రైతులు నీరు లేక నష్టపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. అందువల్ల ఒక్క తడికి కనీసం వారం రోజులు కొమ్మమూరు కాలువకు సాగునీరు ఇవ్వాలని పై గ్రామాల రైతులు కోరుకుంటున్నారని తెలిపారు. వెంటనే నీరు ఇచ్చి మెట్ట పంటలు వేసిన రైతులను ఆదుకోవాలని సిపిఎం నాయకులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఈ విషయం కాలువ ఉన్నతాధికారులను కలిసి పరిస్థితిని వివరించి రైతులకు అండగా ఉంటామన్నారు.

ఫాగింగ్‌కు పాతర..దోమల జాతర

నేడు 'వెలిగొండ' ప్రారంభం

(మొదటిపేజీ తరువాయి)

నేతలతో మాట్లాడతారు. 10:40కు ఫొటో గ్యాలరీ చూస్తారు. 10:50కు వెలుగొండ పైలాన్ ఆవిష్కరిస్తారు. 10:52కు ప్రాజెక్టు ముఖ్యమైన ప్రదేశాన్ని పరిశీలిస్తారు. 10:55కు మీటింగ్ హాలుకు చేరుకుంటారు. 10:55 నుంచి 11:10 వరకు ప్రాజెక్టు లబ్ధిదారులతో మాట్లాడతారు. 11:15 నుంచి 11:25 వరకు రెండో టన్నెల్‌ను సందర్శిస్తారు. 11:30కు ఎగువచెర్లోపల్లికి చెరుకొని తాడేపల్లికి బయలుదేరుతారు. ఈ నేపథ్యంలో టన్నెల్, హెలికాప్టర్ ల్యాండ్ అయ్యే ప్రదేశం, లబ్ధిదారులతో మాట్లాడే ప్రదేశం తదితర ప్రాంతాలను సందర్శించి తీసుకోవాల్సిన జాగ్రత్తలను అధికారులు చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డితో చర్చించారు. కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పరమేశ్వరరెడ్డి, ఏఎస్పీ నాగేశ్వరరావు, జడ్పీ సీఈవో జాలిరెడ్డి, మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా, ప్రాజెక్టు ఎస్ఈ అబుద్ అలీం, విద్యుత్ ఎస్ఈ కెవిఎస్ సత్యనారాయణ, వైసీపీ నాయకులు గంటా వెంకట రమణారెడ్డి, అమ్మిరెడ్డి రామిరెడ్డి, గుమ్మా యల్లేష్, మజీద్, గోవిందరెడ్డి, ఉడుముల శ్రీనివాసరెడ్డి, దుగ్గెంపూడి వెంకటరెడ్డితో పాటు వైసీపీ నాయకులు, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

ఈ క్రింది వార్తకు ఫోటో పంపిస్తున్నామ్, రైటప్
2 వైపిఎల్ 5. మాట్లాడుతున్న ఎంఈవో ఆంజనేయులు
3 వైపిఎల్ 5. ప్యాడ్‌లు పంపిణీ చేస్తున్న దృశ్యం
ఘనంగా ప్రభుత్వ పాఠశాలల వార్షికోత్సవాలు
ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కొలుకులలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంఈవో పి ఆంజనేయులు మాట్లాడుతూ విద్యార్థులు జరుగనన్న పదో తరగతి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలన్నారు. ఉన్న కొద్ది సమయంలో ఉపాధ్యాయులు చెప్పే సూచనలు పాటించాలని తెలిపారు. ఒక క్రమ బద్ధమైన టైం టేబుల్ ఏర్పాటు చేసుకొని చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చునని తెలిపారు. ఉపాధ్యాయులు కూడా విద్యార్థులకు మార్గదర్శకత్వం, మంచి సూచనలతో ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేయాలని కోరారు. కొలుకుల పాఠశాలలో హిందీ ఉపాధ్యాయుడు శాస్త్రి 54 మంది పదో తరగతి విద్యార్థులకు పరీక్ష అట్టలు, కిట్లు పంపిణీ చేశారు. యర్రగొండపాలెంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో కేరళ పర్వతారోహరణం చేసి వచ్చిన ఎన్‌సిసి విద్యార్థులు, గత సంవత్సరం ఎన్ఎంఎంఎస్‌లో విజేతలైన విద్యార్థులు, జిల్లా స్థాయిలో సైన్స్‌ఫేర్ విజేతలు, చెకుముకి విజేతలు, విజేతలందరి తల్లిదండ్రులను ఘనంగా సన్మానించారు. పూర్వ విద్యార్థులు వెంకటరెడ్డి, శ్రీను, వారి మిత్రులు కలిసి రూ.25 వేల విలువ కలిగిన విద్యార్థులకు ఉపయోగపడే కంప్యూటర్లు పాఠశాలకు అందజేశారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమాల్లో ఎంఈవో-2 మల్లు నాయక్, దోర్నాల ఎంఈవో మస్తాన్ నాయక్, పుల్లలచెరువు ఎంఈవో సామ్యూల్ జాన్, ఎస్టీవో ముత్యం, ప్రధానోపాధ్యాయులు బాలు నాయక్, రమాదేవి, మంత్రూనాయక్, పిచ్చారావు, హేమ్లా నాయక్, సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

బొగ్గు లోడుకు మంటలు

ప్రజాశక్తి-పెద్దదోర్నాల



మంటలు వస్తున్న బొగ్గు లోడు

రాయంచరారం నుంచి ఛత్తీస్‌గఢ్ వెళ్తున్న బొగ్గు లోడుకు దోర్నాల మండల సమీపంలో మంగళవారం మంటలు వ్యాపించి పొగలు వచ్చాయి. గమనించిన ప్రజలు లారీ డ్రైవర్‌కు చెప్పడంతో పాటు అగ్ని మాపక అధికారికి సమాచారం అందజేశారు. దీంతో అగ్ని మాపక అధికారి విలియం తన సిబ్బందితో వచ్చి బొగ్గు బస్తాలను కింద పడేసి లోపల మండుతున్న బొగ్గులను ఆర్పి వేశారు. దీంతో పెను ప్రమాదం తప్పింది. లేకుంటే లారీ కూడా దగ్ధమయ్యేదని డ్రైవర్ వాపోయాడు.

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

దోమల దండయాత్ర మొదలైంది. వాటి నిర్మూలనకు ఫాగింగ్ యంత్రాలు ఉన్నా వాటిని సక్రమంగా వినియోగించుకోక పోవడంతో మూలకు చేరాయి. దీంతో దోమలు విజంభించి విషజ్వరాలకు గురువుతున్నారు. యర్రగొండపాలెం మండలంలోని కొలుకుల, అమనుగుడిపాడు, వాదంపల్లి, గుర్రపుశాల, తమ్మడ పల్లి, అయ్యంబొట్లపల్లి, యర్రగొండపాలెంలలో మురుగు కాలువ లు సక్రమంగా లేవు. ఇళ్ల నుంచి మురుగు నీరు బయటకు వచ్చి ఎక్కడికక్కడే తిష్ట వేస్తుంది. దోమల బెడద పెరిగి అక్కడి వారు జ్వరాలతో బాధపడుతున్నారు. పారిశుద్ధ్యం విషయంలో ఏమాత్రం అలక్ష్యంగా ఉన్నా దోమలు వ్యాప్తి చెంది డెంగ్యూ, మలేరియాతో పాటు కాలానుగుణ వ్యాధులు వ్యాపిస్తాయి. ప్రస్తుతం వాతా వరణంలో మార్పులు కారణంగా జలుబు, జ్వరాలతో బాధపడు తున్న రోగులతో ఆసుపత్రులు కిటకిటలాడుతున్నాయి. పంచాయ తీల్లో ఫాగింగ్ యంత్రాలు అందుబాటులో ఉన్నా దోమల నియంత్రణ చర్యలు చేపట్టకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి వాటి వినియోగంపై దష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు. యర్రగొండపాలెం మండలంలో 18 గ్రామ పంచాయతీలు ఉండగా రెండేళ్ల కిందట స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా ఫాగింగ్ యంత్రాలు, బుష్ కట్టర్లు, ఇన్సులేటర్లు, మిస్ట్ బైజర్లు ప్రభుత్వం అందించింది. అయితే పారిశుద్ధ్య నిర్వహణకు నిధుల కొరత, మరమ్మతులు, వినియోగించే విధానం తెలియక పలు గ్రామాల్లో వాటిని అటకెక్కించారు.

పంచాయతీలకు భారం..

ఫాగింగ్ యంత్రాలు వినియోగం పంచాయతీలకు భారంగా మారింది. యంత్రాల్లో డీజిల్, వీధుల్లో తిరిగేందుకు మరో వాహనానికి ఖర్చులు కలిపి సుమారు ఒక్కరోజుకి రూ. 2,000 వరకు ఆవుతోందని పంచాయతీ పాలకవర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే ఆర్థిక సంఘం నిధులు రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లించడంతో నిధులు లేక గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ అంతంత మాత్రంగా ఉంది. ఫాగింగ్ యంత్రం వినియోగించి



దుర్గంధం వెదజల్లుతున్న డ్రైనేజీ

సుమారుగా ఏడాదైందని గ్రామస్థులు అంటున్నారు.

దోమలతో అగచాట్లు పడుతున్నాం
గర్నెపూడి సైమన్, యర్రగొండపాలెం

యర్రగొండపాలెం పట్టణంలో డ్రైనేజీ వ్యవస్థ అధ్వానంగా ఉంది. మురుగు నీరు దుర్గంధ వెదజల్లుతోంది. దోమలకు నిలయంగా మారాయి. రాత్రుల వేళ ఇళ్లపై దోమలు దండయాత్ర చేస్తున్నాయి. దోమలు కుట్టడంతో విషజ్వరాలు ప్రభలుతున్నాయి.

పారిశుద్ధ్యాన్ని మెరుగు పరచాలి
షేక్ మహబూబ్‌వలి, యర్రగొండపాలెం

యర్రగొండపాలెంలో పారిశుద్ధ్యం అధ్వానంగా ఉంది. ఎక్కడి నీరు అక్కడే నిలుస్తోంది. విష జ్వరాలు తీవ్రంగా వస్తున్నాయి. పంచాయితీ సిబ్బంది పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టడం లేదు. దీంతో ఎక్కడి చెత్త అక్కడే నిలువ ఉండి దోమల కేంద్రాలుగా మారుతున్నాయి. పారిశుద్ధ్యాన్ని మెరుగు పరచాలి.

నిర్మూలనకు చర్యలు చేపడతాం
ఈదుల రాజశేఖర్‌రెడ్డి, ఈవోఆర్డీ, యర్రగొండపాలెం

పంచాయతీలకు సరఫరా చేసిన ఆధునిక యంత్రాలు వినియోగించే విధంగా చర్యలు చేపడతాం. గ్రామాల్లో పారిశుద్ధ్యం సమస్య ఉత్పన్నం కాకుండా అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండే విధంగా చర్యలు తీసుకుంటాం. దోమలు నివారణకు తగిన ఏర్పాట్లు చేస్తాం.

ఒంగోలు అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి
వారి కోర్టు లో
OS No : 312/2016

మద్దినేని జయలక్ష్మి(డైడ్) వగైరా ....వాదులు
మరియు
డాక్టర్ ఆలూరి భాస్కరరావు డైడ్ వగైరాలు ....ప్రతివాదులు

To
ఆరో ప్రతివాది
మద్దినేని శ్రీనివాస బాబు
S/o సుబ్బారావు ప్లాట్ నెంబర్ 202
సింధుస్ శ్రీ శ్రీనివాస బృందావనం అపార్ట్‌మెంట్
ప్రగతినగర్, మంగమూరురోడ్డు, ఒంగోలు టౌన్

పై నెంబర్ దావాలో మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినా ముట్టనందున కోర్టు వారు మీ నోటీస్ నిమిత్తం తేదీ : 22-03-2024 నకు వాయిదా వేసినారు తేదీ : 22-03-2024 న ఉదయం 10:30 కి మీరు స్వయంగా గాని లేదా లాయరు ద్వారా గాని హాజరై పై కోర్టు వారి ఎదుట హాజరు పడి మీ ఆక్షేపణలు తెలియజేయగలరు లేనియెడల కేసు పరిక్షమున తీర్మానం చేయబడునని తెలియజేయడమైనది

// కోర్టు వారి ఉత్తర్వులు మేరకు //

ఇట్లు
ఎం.గంగాధర్‌రావు
కె.శివ ప్రసాద్‌రావు
వై.శ్రీనివాసులు
ఎస్.సత్యనారాయణ
వాది తరపు అడ్వకేట్స్, ఒంగోలు

డ్వాక్రా రుణాలను మాఫీ చేసిన ఘనత జగనన్నదే

ఆసరా చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి

ప్రజాశక్తి-కంభంరూరల్

పాదయాత్రలో మహిళలకు ఇచ్చిన హామీ మేరకు డ్వాక్రా రుణాలను మాఫీ చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికే దక్కిందని మార్కాపురం ఎమ్మెల్యే, వైసిపి గిద్దలూరు సమన్వయకర్త కుందురు నాగార్జునరెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని ఉదయగిరి బృందావన్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన వైఎస్సార్ ఆసరా 4వ విడత వారోత్సవాల్లో ఎమ్మెల్యే అన్నా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి మాట్లాడుతూ మహిళల అభ్యున్నతి కోసం, అన్ని వర్గాల మహిళలను ఆర్థికంగా ఆదుకోవడానికి వైఎస్సార్ ఆసరా పథకం రూపొందించారన్నారు. ఈ పథకం వలన మహిళలు స్వతహాగా అనేక చిన్న చిన్న కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసుకొని, ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ఉపయోగ పడుతుందని అన్నారు. రాబోయే ఎన్నికల్లో ముఖ్యమంత్రిని మరలా అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. గిద్దలూరు ప్రజలు జగనన్న తర్వాత అంతటి అభిమానంతో భారీ మెజార్టీ అందించారన్నారు. జగనన్న ఆదేశాల మేరకు గిద్దలూరు నుంచి రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజాసేవకై వస్తున్న తనను ఆశీర్వదించి గెలిపించాలని ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి మహిళలను కోరారు. ఈ కార్యక్రమంలో మూడు మండలాల వైసీపీ, నాయకులు, కార్యకర్తలు, అధికారులు, మహిళలు పాల్గొన్నారు.

50 కుటుంబాలు టిడిపిలో చేరిక

ప్రజాశక్తి-పొదిలి: మండలంలోని మూగచింతల గ్రామంలో సోమవారం రాత్రి 50 వైసీపీ కుటుంబాలు మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరాయి. ఈ సందర్భంగా పార్టీలో చేరిన కుటుంబాల వారు మాట్లాడుతూ గత ఎన్నికల్లో వైసిపి తమ ఓట్లు దండుకొని గ్రామాల అభివృద్ధిని పూర్తిగా పక్కన పెట్టేశారని, కందుల నారాయణ రెడ్డి ఆధ్వర్యంలోనే వెలుగొండ ప్రాజెక్టు పూర్తి అవుతుందని, మార్కాపురం జిల్లా సాధన సాధ్యమని, మార్కాపురం నియోజకవర్గం అభివృద్ధి ఒక్క కందుల నారాయణరెడ్డితోనే సాధ్యమని భావించి తాము తెలుగుదేశం పార్టీలో చేరుతున్నామని అన్నారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో చేరుతున్నవారు ఇక మీదట తెలుగుదేశం కార్యకర్తలని, వారికి ఏ అవసరం వచ్చినా ఆదుకుంటానని అన్నారు. తెలుగుదేశం పార్టీలో చేరినవారిలో గుమ్మళ్ల సుబ్బారావు, కిలారి శ్రీనివాసులు, బత్తినేని హరిబాబు, గజ్జ ఏలియా, వేల్పుల ఏసేబు, బండారు పెద్దబ్బాయిలకు మండల టిడిపి నాయకులు కాటూరి వెంకటనారాయణ బాబు (పెద్దబాబు), యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, కాటూరి నారాయణప్రతాప్ (చిన్నబాబు), గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్.ఓ.సి.నెం: **27/2024/ఎ1**
మార్కాపురం పురపాలక సంఘం
తేది : **05-03-2024**

బహిరంగవేలం నోటీసు

మార్కాపురం పురపాలక సంఘమునకు సంబంధించి 2024-25 ఆర్థిక సంఎరమునకుకూరగాయల మార్కెట్, చేపల మార్కెట్, జంతువధశాలను మరియు ఈ క్రింద తెలిపిన వివిధ సెంటర్లలోని '5' షాపులు మరియు '1' బంకును తేది. 12-03-2024, మంగళవారము ఉదయం గం. 11.00 లకు బహిరంగవేలము నిర్వహించబడును, గుత్తకాలము:-షాపులు/బంకునకు స్వాధీనపరచిన తేది నుండి 3సం.ములు, **గుత్తకాలము :-** మార్కెట్లు / జంతువధశాలకు స్వాధీన పరచిన తేది నుండి తేది : 31-03-2025 వరకు. సదరు వివరములు క్రింది విధముగా వున్నవి.

గుత్త వివరములు	వేలంపాటలో పాల్గొనుటకు ముందుగా చెల్లించవలసిన ఇన్షియల్ ధరావత్తు రూ.	సాల్వెన్సీ మొత్తము రూ.
కూరగాయల మార్కెట్	2,00,000/-	5,00,000/-
చేపల మార్కెట్	10,000/-	1,00,000/-
జంతువధశాల	50,000/-	2,00,000/-
<u>క్రొత్తమార్కెట్ పడమర వైపు</u>	3,00,000/-	
1) వెస్ట్‌షాపు నెం : 7		
<u>క్రొత్తమార్కెట్ దక్షిణము వైపు</u>		
2) సౌత్‌అపు నెం.3		
<u>**పురపాలక సంఘ ఆవరణలోని**</u>		
<u>**ఈ-సేవా సెంటర్**</u>		
3) సౌత్‌షాపు నెం. 5 (మెట్ల క్రింది గది)	25,000/-	3,00,000/-
<u>**శ్రీ అయ్యప్పస్వామి టెంపుల్ ఆపోజిట్**</u>		
4) వెస్టాపునెం. 2 (షెడ్యూల్యాస్ట్ రిజర్వేషన్)		
<u>**శ్రీ అయ్యప్పస్వామిటెంపుల్ ఆపోజిట్**</u>		
5) నార్త్ షాపునెం. 7		
<u>**గాంధీపార్కు సెంటర్**</u>		
1) సౌర్బంకునెం: 2	15,000/-	1,50,000/-

బహిరంగవేలము పాటలో పాల్గొనుటకు ఆసక్తి గలవారు నిర్ణీత సాల్వెన్సీ, అబెస్ట్ దస్తావేజులు, ఇ.సి మొదలగు ఇతర ధృవపత్రములను ముందుగా దాఖలుపరచి, నిర్ణీత ధరావత్తు పాటలో చెల్లించి వేలంపాటలో పాల్గొనవలెను, మిగతావివరములు కార్యాలయము పనిచేయువేళలలో రెవెన్యూ విభాగము నందు సంప్రదించి తెలుసుకొనవచ్చును.

గమనిక:-
1) పై తెలిపిన శ్రీ అయ్యప్పస్వామి టెంపుల్ అపోజిట్ వెస్ట్ షాపునెం.2 షెడ్యూల్యాస్ట్ రిజర్వేషన్ క్రింద వున్నందున సాల్వెన్సీ సర్టిఫికెట్ తో పాటుగా కులధృవీకరణ పత్రమును తప్పక పొందియుండవలెను.
2) మార్కాపురం పురపాలక సంఘ పరిధిలో అస్తులను కలిగియుండి. అట్టి అస్తులపై మాత్రమే పొందిన సాల్వెన్సీ సర్టిఫికెట్లు వేలంపాటకు అనుమతించబడును.
3) ధరావతుస్తు క్యాష్ రూపములో మాత్రమే చెల్లించవలెను. చెక్కులు మరియు డిమాండ్ డ్రాఫ్టు అనుమతించబడవు.
4) షాపురూము/బంకుకు గుత్తకాలము స్వాధీనము చేసిన తేది నుండి 3 సం.ముల వరకు మాత్రమే.

కమీషనరు
మార్కాపురం పురపాలక సంఘం

ప్రజాశక్తి 3
బుధవారం 6 మార్చి 2024

చప్పగా ఉప్పు ధర..

- పెరిగిన దిగుబడి..తగ్గిన ధర
- అయోమయంలో రైతులు

ప్రజాశక్తి-శింగరాయకొండ

ఉప్పు రైతుల పరిస్థితి చప్పగా మారింది. ఈ ఏడాది ధరలు అధికంగా ఉంటాయని ఆశపడ్డ ఉప్పు రైతు పరిస్థితి దారుణంగా ఉంది. దిగుబడి బాగా వచ్చినప్పటికీ ధరలు మాత్రం చప్పగా ఉన్నాయి. మండల పరిధిలోని పాకల , ఊళ్ల పాలెం, బింగినపల్లి గ్రామాల్లో అధికారికంగా,



పొలంలో నిల్వ చేసిన ఉప్పు కుప్పలు



ఉప్పును కుప్ప చేస్తున్న రైతు

అనధికారికంగా కలిపి 3,000 ఎకరాల్లో ఉప్పును పండిస్తున్నారు. సహజంగా ఈ మూడు గ్రామాల్లో గతంలో వరి సాగు అధికంగా ఉండేది. ప్రస్తుత పరిస్థితుల రీత్యా వరి సాగు లేకపోవడంతో రైతులు రిటర్న్ తీసుకొని ఉప్పు సాగు వైపు అడుగులు వేశారు. ఉప్పు దిగుబడి అధికంగా వచ్చినప్పటికీ ధరలు భారీగా పడిపోయాయి. ఉప్పు కొటారులో పనిచేసే కూలీలకు ధరలు పెరిగాయే తప్ప ఉప్పుకి పెరగడం లేదని రైతులు చెబుతున్నారు. కూలీలకు గతేడాది రూ.175 రూపాయలు కూలి ఉండేది. ఈ ఏడాది రూ.200 పెంచినట్లు తెలిపారు. ఉప్పు ధర ఆతరహా పెరిగే పరిస్థితి కనిపించడం లేదని చెబుతున్నారు. గతంలో 80 కేజీలు బస్తా ధర రూ.250 రూపాయల నుంచి 300 రూపాయలు పలికేది. ప్రస్తుతం 50 కేజీలతోనే బస్తా నింపుతున్నారు. వ్యాపారులంతా సిండికేట్ అయి రూ. 50 కేజీల బస్తాను రూ. 150 మించి కొనుగోలు చేయడం లేదు. ఎకరాకు 1,000 బస్తాల దిగుబడి వస్తుంది. దిగుబడి మాత్రం బాగా ఉన్నప్పటికీ ధర వ్యాపారుల సిండికేట్‌తో పెరగడం లేదని రైతులు చెబుతున్నారు. ఊళ్ల పాలెం నుంచి తమిళనాడు,కర్ణాటక,మహారాష్ట్ర,కేరళ, తెలంగాణ రాష్ట్రాలకు ఉప్పు అధిక మొత్తంలో రవాణా అవుతుంది.

వైసిపి నాయకుల సమావేశం

ప్రజాశక్తి-పామూరు



మాట్లాడుతున్న దద్దాల నారాయణ యాదవ్

స్థానిక వైసిపి కార్యాలయంలో ఆపార్టీ ముఖ్య కార్యకర్తలతో రామిరెడ్డి అధ్యక్షతన మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వైసిపి కనిగిరి నియోజక వర్గ ఇన్‌ఛార్జి దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ కనిగిరి నియోజకవర్గం లో బీసీ కులాలకు ప్రాధాన్యత ఇచ్చి బీసీలను ఎమ్మెల్యేగా చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డికి సాధ్యమైందన్నారు. రాబోయే ఎన్నికల్లో వైసీపీ కార్యకర్తలు నాయకులు ఐక్యంగా ఉండి వైసిపిని గెలిపించాలన్నారు. రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ దద్దాల నారాయణ యాదవ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈనెల 10న నిర్వహిస్తున్న సిద్ధం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో యాదాల వెంకట సాయి, ఎఎంసి వైస్ చైర్మన్ చాంద్‌బాషా, గట్ల భాస్కర్ రెడ్డి, అంబటి కొండారెడ్డి ,రవి, పువ్వాడ రాంబాబు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఆవులను ఇతర ప్రాంతాలకు తోలు కెళ్తున్న పశుపోషకుడు

వలస బాటలో జీవాలు

ప్రజాశక్తి - సిఎస్ పురంరూరల్

దాహార్తితో మండల పరిధిలోని గ్రామాల్లోని జీవాలు వలస బాట పట్టాయి. మండలంలో 80 వేలకు పైగా గొర్రెలు, మేకలు, 20 వేలకు పైగా గేదెలు, ఆవులు వున్నాయి. తీవ్ర వర్షాభావం నెలకొనడంతో చెరువులు, కుంటలు అడుగంటి పోయాయి. దీంతో పశుగ్రాసం దొరకడం లేదు. తాగేందుకు కనీసం గుక్కెడు నీరు కూడా దొరకని పరిస్థితి నెలకొంది. దీంతో పోషకులు పశువులను నీటి వనరులు ఉన్న దర్శి, కురిచేడు మండలాలకు తీసుకెళ్తున్నారు.

పేదల సంక్షేమానికి కృషి : బూచేపల్లి

ప్రజాశక్తి- దొనకొండ



రిజిస్ట్రేషన్ పత్రాలు అందజేస్తున్న బూచేపల్లి వెంకాయమ్మ, శివప్రసాదరెడ్డి

పేదల సంక్షేమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తురన్నట్లు జడ్‌పి చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ తెలిపారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద లబ్ధిదారులకు ఇంటి స్థలాల రిజిస్ట్రేషన్ పత్రాలు మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వెంకాయమ్మ మాట్లాడుతూ నవరత్నాల పథకం పేరుతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పేదలకు ఇంటి స్థలం, సొంత ఇంటి కళకు సాకారం చేస్తున్నట్లు తెలిపారు. ఇళ్ల పట్టాలు పొందిన లబ్ధిదారులు అందులో గృహాలు నిర్మించుకొని సంతోషంగా జీవించాలని కోరారు. వైసిపి ప్రభుత్వం అర్హులైన ప్రతి కుటుంబానికి పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించినట్లు తెలిపారు. ఈ నేపత్యంలో రానున్న ఎన్నికల్లో వైసిపి ఆదరించి గెలిపించాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ దొనకొండ మండలం ఎంతో వెనుకబడి ఉన్నట్లు తెలిపారు. ఈ ప్రాంత అభివృద్ధి గురించి సిఎం జగన్‌తో ప్రత్యేకంగా చర్చిస్తామని తెలిపారు. ప్రధానంగా ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తామన్నారు. అనంతరం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 504 మంది లబ్ధిదారులకు ఇంటి స్థలాల రిజిస్టేషన్ పత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు సుజాత, ఎంపిడిఒ వసంతరావునాయక్, వైసిపి మండల మాజీ కన్వీనర్ కాకర్ల కృష్ణారెడ్డి, వివిధ గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



స్థానికులతో మాట్లాడుతున్న ఆదిమూలపు విశాల్

గ్రామాల్లో విశాల్ పర్యటన

ప్రజాశక్తి-కొండపి

మండల పరిధిలోని పెదకండ్లగుంట, నెన్నూరుపాడు గ్రామాలలో మంత్రి సురేష్ తనయుడు విశాల్ మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా నెన్నూరుపాడు గ్రామంలో నడుపు నొప్పితో బాధపడుతూ ఆపరేషన్ చేపించుకోలేని స్థితిలో ఉన్న పోకూరి వెంకటరావు గురించి నాయకులు విశాల్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన విశాల్ తన సొంత నిధులతో ఆపరేషన్ చేయిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం పెదకండ్లగుంట సర్పంచి భువనగిరి సత్యనారాయణ తో కలిసి స్థానికులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పొగాకు బేళ్ల అమ్మకం

ప్రజాశక్తి-కొండపి

కొండపి పొగాకు వేలం కేంద్రానికి ధర్మవరం, కోయవారిపాలెం, వెంకటకృష్ణాపురం, ముక్కోడిపాలెం, తాటాకులపాలెం గ్రామానికి చెందిన రైతులు 356 బేళ్లను అమ్మకానికి తెచ్చారు. అందులో 355 బేళ్లు అమ్ముడు పోయాయి. కిలో పొగాకు అత్యధిక, అత్యల్ప ధర రూ.230 పలికినట్లు వేలం నిర్వహణాధికారి జి.సునీల్ కుమార్ తెలిపారు.

నేడు ఆర్యోగ సురక్ష వైద్యశిబిరం

ప్రజాశక్తి-కొండపి

జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం బుధవారం నిర్వహిస్తున్నట్లు పంచాయితీ కార్యదర్శి చలపతిరావు తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల ఈ వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. వైద్యశిబిరంలో నిపుణులైన డాక్టర్లు పాల్గొని వైద్యసేవలు అందిస్తారని తెలిపారు. ప్రజలుఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మిట్టమీదిపల్లిలో ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి- కొమరోలు

సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిని గెలిపించాలని కోరుతూ మండల పరిధిలోని మిట్టమీదిపల్లి గ్రామంలో సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి సంజీవరెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



గాయపడిన నాగభూషణం

వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి-కొమరోలు

కారు బైకును ఢీకొన్న ఘటనలో ఓ వ్యక్తికి గాయాలయ్యాయి. ఈ ఘటన మండల పరిధిలోని అలసందలపల్లి గ్రామ సమీపంలోని అమరావతి-అనంతపురం జాతీయ రహదారిపై సోమవారం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో నంద్యాలకు చెందిన నాగభూషణం అనే వ్యక్తికి గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని 108 వాహనంలో గిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం నంద్యాలకు తరలించారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కోటేశ్వరరావు తెలిపారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న కోఆర్డినేటర్ మట్టా జోస్న

భవిత కేంద్రం ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి - అద్దంకి

ఎంపియుపి పాఠశాల (సత్రంబడి) నందు నిర్వహిస్తున్న భవిత కేంద్రంను జిల్లా సమగ్ర శిక్ష ఐఈ కో ఆర్డినేటర్ మాట్టా జ్యోస్న మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేంద్రంలోని విద్యార్థుల, ఉపాధ్యాయుల రిజిస్టర్లు, రికార్డులను సమగ్రంగా పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం ప్రతివిద్యార్థి నోట్ పుస్తకాలను పరిశీలించారు. వారి వ్యక్తిగత విద్య, మానసిక సంభాషణా నైపుణ్యాలను పరిశీలించారు. వారికి ప్రత్యేక శిక్షణను అందిస్తున్న ఉపాధ్యాయులు కొంగల శ్రీనివాసు, పాలపాపర్తి యోనాలను, వారికి సేవలు అందిస్తున్న ఆయా లక్ష్మిని ఆభినందించారు. దాతలు అందిస్తున్న సహకారం మారువలేనిదని కొనియాడారు. స్థానిక భవిత కేంద్రం జిల్లాలో మోడల్ కేంద్రంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. భవిష్యత్తులో ఈ కేంద్రం మరింత అభివృద్ధి పథంలో ముందుండాలని కోరారు. ప్రతి ఒక్క తల్లిదండ్రులు అవకాశాన్ని తప్పకుండా వినియోగించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంఇఒ గంగాధరరావు, హెచ్ఎం ఇట్టా రామారావు పాల్గొన్నారు.



వీడ్కోలు సభలో ఎంఇఒ బూదాటి సుధాకరరావు

పదోతరగతి విద్యార్థులకు వీడ్కోలు

ప్రజాశక్తి - అద్దంకి

మండలంలోని చక్రాయపాలెం జెడ్పి ఉన్నత పాఠశాల్లో వార్షికోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. 10వ తరగతి విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు వీడ్కోలు పలికారు. విద్యార్థులు పరీక్షలు రాసే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పరీక్షలకు ఎలా సిద్ధం కావాలనే విషయాలను హెచ్ఎం, ఉపాధ్యాయులు వివరించారు. హెచ్ఎం కెవి శ్రీనివాసరావు అధ్యకతన జరిగిన సభలో ఎంఈఓ బూదాటి సుధాకరరావు మాట్లాడుతూ విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా నేర్చుకున్న విషయాలను బాగా జ్ఞాపకం ఉండేలా రివిజన్ చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పీసీ చైర్మన్ గోగులమూడి పార్వతి, చక్రాయపాలెం పూర్వ హెచ్ఎం సన్నమూరి మారుతి, తిమ్మాయ్యపాలెం హెచ్ఎం పెంట్యాల గంగాధరరావు, ఎస్జె శ్రీనివాసరావు, ధర్మవరం జెడ్పి ఉన్నత పాఠశాల హెచ్ఎం వూటుకూరి శ్రీనివాసులు, గోరకాయపాలెం హెచ్ఎం లక్కరాజు సుజాత, వేంపరాల ఎంపియుపిఎస్ హెచ్ఎం సాంబశివరావు, గోపాలాపురం ఎంపిపిఎస్ హెచ్ఎం బివి రత్నం, సింగరకొండపాలెం ఎంపీపీ ఎస్ సమాధాన కుమార్, పురుషోత్తం పాల్గొన్నారు.

బీసీలకు పూర్వ వైభవం

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

బీసీలకు టిడిపితోనే పూర్వవైభవం వస్తుందని, రాజకీయంగా, ఆర్థికంగా సముచిత స్థానం కల్పించడమే లక్ష్యంగా బీసీ డిక్లరేషన్ టిడిపి చేపడుతున్నట్లు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలిపారు. మంగళగిరిలోని నాగార్జున యూనివర్సిటీ ఎదురుగా నిర్వహించిన జయహో బిసి సదస్సుకు ఆయన హాజరయ్యారు. బీసీలకు రాజకీయ పదవులు కల్పించిన ఘనత టిడిపి కే దక్కుతుందని అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టాన్ని సైతం అమలు చేసేందుకు టిడిపి నిర్ణయించినట్లు తెలిపారు. వైసీపీ పాలనలో బీసీలకు వేధింపులు, దాడులు తప్ప ఒరిగిందేమీ లేదన్నారు. అమలు కాని హామీలు ఇచ్చి వాటిని అమలు చేయకుండా వైసిపి ప్రజలను మోసం చేసిందన్నారు. బీసీలను మోసం చేసిన జగన్మోహన్ రెడ్డికి వచ్చే ఎన్నికల్లో గుణపాఠం తప్పదని ఏలూరి హెచ్చరించారు.

ఉత్సాహంగా 'నారీ కోసం నాగసత్యలత'

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు నగరం 34వ డివిజన్ రాజీవ్ నగర్‌లో నారీ కోసం – నాగ సత్యలతమ్మ – కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. కార్యక్రమలో భాగంగా దామచర్ల నాగసత్య లత స్థానిక మహిళలతో కలిసి స్థానిక సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా నాగ సత్యలత మాట్లాడుతూ టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు హయాంలో ఒంగోలు నగరం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. ఆయా డివిజన్‌లలో మౌలిక వసతులు కల్పించారన్నారు. రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీని ఆదరించాలని, మరోసారి ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావును ఆశీర్వదించాలని కోరారు. రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావటం ఖాయమని, స్థానిక సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమం లో 34వ డివిజన్ లోని ప్రజలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నాగసత్యలత

బాల్యవివాహాలపై అవగాహన సదస్సు



సదస్సులో మాట్లాడుతున్న సిడిపిఒ సుధ

ప్రజాశక్తి - సంతమాగులూరు

వ్యవసాయం నుంచి అంతరిక్షం వరకు సకల రంగాలల్లో స్త్రీలు సమున్నత స్థానాల్లో విశేష కృషి చేస్తున్నారని సిడిపిఓ డి సుధ అన్నారు. మండలంలోని కస్తూరిబా గాంధీ పాఠశాల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బాలికలకు బాల్యవివాహలపై, చట్టాలపై అవగాహన సదస్సు మంగళవారం నిర్వహించారు. ఈ సదస్సులో భేటీ బచావో, బేటీ పడావో, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ అంశాలపై బాలికలకు అవగాహన కల్పించారు. బాల్య వివాహాలు చేసుకోవడం వల్ల వచ్చే అనర్థాలపై చర్చావేదిక నిర్వహించారు. బాలికా సంరక్షణ, చట్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంఇఒ దినేష్ కుమార్, ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మి, ఐసిడిఎస్ సూపర్ వైజర్ ప్రమీల పాల్గొన్నారు.

పర్చూరు : బాలికలు చైతన్య వంతులు కావాలని సీడీపీఓ సుభద్ర అన్నారు. ఈ నెల 8న జరిగే జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మంగళవారం స్థానిక ఎస్‌కెపీఆర్ డిగ్రీ కళాశాల్లో బాలికల హక్కుల గురించి అవగాహన కల్పించారు. మహిళలకు రాజ్యాంగం కల్పించిన హక్కుల గురించి వివరించి న్యాయ సలహాలు ఇచ్చారు. ఆపదలో ఉన్నప్పుడు బాలికలు ఏవిధంగా ప్రవర్తించాలో వివరించారు. అనంతరం కళాశాల్లోనే మానవహారంగా ఏర్పడి నినాదాలు చేశారు. కార్యక్రమంలో సూపర్వైజర్ పి దీపాదేవి పాల్గొన్నారు.

మార్టూరు రూరల్ : మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని ఐసిడిఎస్ ద్రోణాదుల సెక్టార్ సూపర్ వైజర్ కప్పెర పద్మ అన్నారు. పర్చూరు ఐసిడిఎస్ పరిధిలోని చిమ్మిరిబండ ప్రభుత్వ ఉన్నత పాఠశాల్లో ముందస్తు మహిళా దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. మహిళా పోలీస్ శ్రీలక్ష్మి, అంగన్‌వాడి కార్యకర్తలు విజయకుమారి, దనలక్ష్మి, లక్ష్మి ప్రమీల మాట్లాడారు. మార్టూరు బలరాం కాలనిలోని అంగన్‌వాడి కేంద్రంలో ముందస్తు మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. యద్దనపూడి మెడికల్ ఆఫీసర్ నిహారిక బాలికలు మహిళలకు అవగాహన కల్పించారు. ఐసిడిఎస్ సూపర్ వైజర్ తలమాల శిరీష, బాచిన కుసుమాంబ, గోరంట్ల విజయలక్ష్మి, వైద్యసిబ్బంది ప్రమీల, శారద, వనజ పాల్గొన్నారు.



పర్చూరులో మాట్లాడుతున్న సిడిపిఒ సుభద్ర

విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ

ప్రజాశక్తి - పర్చూరు

మండలంలోని నాగులపాలెం గ్రామంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల (బాలికలు) నందు, యద్దనపూడి మండలం పోలూరు గ్రామంలోని పరుచూరి శేషాచార్య ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు 10వ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థినీ, విద్యార్థులకు రోటరీ ప్రతినిధులు నర్రా వెంకటేశ్వరరావు (వెంకట్), లక్ష్మీసుధ ఆర్థిక సహాయంతో ఎగ్జాం ప్యాడ్స్, పరీక్ష సామాగ్రి 120మందికి క్లబ్ అధ్యక్షుడు నాగబైరు శ్రీనివాసరావు చేతులు మీదుగా అందజేశారు. దాత నర్రా వెంకటేశ్వరరావు విద్యార్థులు పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. క్లబ్ అధ్యక్షుడు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పి విశ్వరాణి మాట్లాడుతూ రోటరీ క్లబ్ సహకారం విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. దాతలకు, రోటరీ క్లబ్ ప్రతినిధులకు ధన్యవాదంలు తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి పంబి సదానందరెడ్డి, సీనియర్ సభ్యులు పాబోలు ఉదయ భాస్కర్, కోడూరి సుబ్రహ్మణ్యాచారి, తేల్ల రమేష్ చంద్ర, కోమటి ఆంజనేయులు, పాబోలు వెంకన్న పాల్గొన్నారు.



పరీక్ష సమాగ్రి పంపిణీ చేస్తున్న రోటరీ ప్రతినిధులు

సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా : కరణం వెంకటేష్

ప్రజాశక్తి - చీరాల

నియోజకవర్గంలో అభివృద్ధి పనులు త్వరగా పూర్తిచేయాలని వైసిపి ఇన్చార్జి కరణం వెంకటేష్ బాబు కోరారు. గుడ్ మార్నింగ్ చీరాల కార్యక్రమంలో భాగంగా మంగళవారం బాయ్స్ హై స్కూల్ గ్రౌండ్లో వాకర్స్ అసోసియేషన్ సభ్యులను కలిసి మాట్లాడారు. మైదానంలో జరుగుతున్న అభివృద్ధి పనులను త్వరలోనే ప్రారంభిస్తామని అన్నారు. ఎలాంటి సమస్యలున్న తన దృష్టికి తీసుకురావాలని కోరారు. తాజా మాజీ ఎంఎల్ఎ కరణం బలరామకృష్ణమూర్తి, వైసిపి ఇంచార్జి వెంకటేష్ బాబు పని తీరు పట్ల వాకర్స్ అసోసియేషన్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. మునిసిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ బొనిగల జైసన్ బాబు ఉన్నారు.



వాకర్స్‌తో మాట్లడుతున్న కరణం వెంకటేష్



విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న ప్రతినిధులు

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

ప్రజాశక్తి - చీరాల

ప్రకాశం గ్లోబల్ ఎన్నారై ఆర్గనైజేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేరాల ఎఆర్ఎం ఉన్నత పాఠశాల్లో గ్రంధాలయానికి రూ.30వేల విలువైన పుస్తకాలను మంగళవారం అందజేశారు. ఫౌండేషన్ వ్యవస్థాపకులు కొర్రపాటి సుధాకర్, పాఠశాల హెచ్ఎం బి సాల్మన్ రాజు మాట్లాడుతూ వేసవి సెలవుల్లో తీరిక సమయాల్లో క్రమం తప్పకుండా పుస్తక పఠనం చేయడం ద్వారా ప్రపంచ జ్ఞానాన్ని పెంచుకోవాలని సూచించారు టెక్నాలజీ పెరిగిపోతున్న ప్రస్తుత సమయంలో పుస్తకాలను చదవడం ఒక వ్యసనంగా మార్చుకోవాలని సుధాకర్ సూచించారు. విదేశాల్లో స్థిరపడ్డ భారతీయుల సహకారంతో అనేక పాఠశాలల్లో పుస్తకాలను పంపిణీ చేయడంతో పాటు మొక్కలు నాటడం, పేద పిల్లలకు సైకిల్ బ్యాంక్ ఏర్పాటు చేయడం వంటి వినూత్న కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కోట నాగేశ్వరరావు, బాపట్ల జిల్లా సైన్స్ కో ఆర్డినేటర్ పవని భాను చంద్రమూర్తి, స్టాఫ్ సెక్రటరీ వై గాంధీ, కె రాజేంద్రప్రసాద్, మంత్రి కృష్ణ మోహన్, టి చంద్రశేఖర్ పాల్గొన్నారు.



పింఛన్ అందిస్తున్న వాలంటీర్ అనూష

తిరుపతి వెళ్లి పింఛన్ అందజేత

ప్రజాశక్తి - చీరాల

వాలంటీర్ తన విధి నిర్వహిణలో బాగంగా తిరుపతిలో కిడ్నీ సమస్యతో బాధపడుతు మహిళకు వాలంటీర్ అనూష అక్కడకు వెళ్లి పింఛను నగదు అందజేశారు. సిఎం ఏర్పాటు చేసిన సచివాలయ వ్యవస్థలో పట్టణంలోని 31వ వార్డులో 23వ సచివాలయం పరిధిలో పనిచేస్తున్న వాలంటీర్ వనమా అనూష ఈనెల 1న పెన్షన్ తన కస్టర్లోని లబ్దిదారులకు పంపిణీ చేసుకొన్నారు. అయితే తన పరిధిలోని తన్నీరు వరలక్ష్మి ఆరోగ్యం బాగాలేక తిరుపతిలో కిడ్నీ ఆపరేషన్ చేయించుకొని తిరుపతిలోని ఇంట్లో చికిత్స పొందుతూ ఉంది. ఆమెకు పెన్షన్ ఇచ్చేందుకు చీరాల నుండి తిరుపతి పూరి ఎక్స్ప్రెస్ రైలులో వెళ్లి అక్కడ పెన్షన్ ఇచ్చి తిరిగి 2న ఉదయానికి చీరాల వచ్చారు. ఈ సందర్భంగా వాలంటీర్ అనూష విధిపట్ల ఉన్నత అధికారులు, వార్డు ఇంచార్జి సల్లూరి అనీల్, సంచివాలయ సిబ్బంది అభినందించారు.

స్వేచ్ఛగా ఓటేయాలి

ప్రజాశక్తి - చీరాల

రానున్న ఎన్నికల్లో ప్రశాంత వాతావరణంలో ప్రజలు ఓటు హక్కు వినియోగించుకోవాలని డిఎస్పి బేతపూడి ప్రసాద్ అన్నారు. సార్వత్రిక ఎన్నికలు ప్రశాతంతంగా జరిగేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. వేటపాలెం మండలం రామాపురంలో చీరాల రూరల్ సీఐ నిమ్మగడ్డ సత్యనారాయణ ఆధ్వర్యంలో ఈపురిపాలెం ఎస్ఐ శివకుమార్ పర్యవేక్షణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన గ్రామస్తులతో మంగళవారం మాట్లాడారు. ఎన్నికల నేపద్యంలో నేర నియంత్రణపై అవగాహన కల్పించాలని అన్నారు. గ్రామస్థులతో సుదీర్ఘంగా మాట్లాడారు. సమస్యలు అడిగి తెలుసుకున్నారు. చట్టాలపై అవగాహన కల్పించారు. ఏదైనా సమస్యలు ఉంటే నేరుగా పోలీసులను ఆశ్రయించాలని సూచించారు.



మాట్లాడుతున్న డిఎస్పి ప్రసాద్

తాగునీటి రవాణా బిల్లులు విడుదల

- 58 ఆవాసప్రాంతాల్లో తిరిగి నీటి రవాణా - ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఈ మర్దన్‌అలీ వెల్లడి



ప్రజాశక్తి-ఒంగోలుబ్యూరో

జిల్లాలో చాలా కాలంగా పెండింగులో ఉన్న తాగునీటి రవాణా బిల్లులను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది.సిఎం జగన్ జిల్లాకు వస్తున్న తరుణంలో ఈ సమస్య ప్రస్తావనకు రాకుండా ఉంచేందుకు హఠాత్తుగా కొంత విడుదల చేశారు.ట్యాంకర్ల ద్వారా నీటిని రవాణా చేసిన కాంట్రాక్టర్లు బిల్లులు కోసం తీవ్ర ఆందోళన చెందుతున్న సంగతి తెలిసిందే. 2019 నుంచి 2022 అక్టోబరు వరకూ పెండింగులో ఉన్న రూ.41.69 కోట్లు మంగళవారం నాడు విడుదల చేశారు.వీటిలో అత్యధికంగా వైపాలెం నియోజకవర్గంలో రూ.31.68 కోట్లు, కనిగిరిలో 59లక్షలు,మార్కాపురం నియోజకవర్గంలో రూ.6.04 కోట్లు, గిద్దలూరుకు రూ.1,22 కోట్లు, దర్శి నియోజకవర్గానికి రూ.2.14 కోట్లు విడుదల చేశారు.ఇదిలా ఉండగా తాగునీటి సమస్య తీవ్రంగా ఉన్న 58 ఆవాసప్రాంతాల్లో మళ్లీ ట్యాంకర్లతో నీటిని రవాణా చేస్తున్నట్లు ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఈ మర్దన్‌అలీ వెల్లడించారు.దొనకొండ, తర్లుబాడు, పెదారవీడు, పుల్లలచెరువు,త్రిపురాంతకం, వైపాలెం మండలాల్లో ఈగ్రామాలున్నట్లు తెలిపారు.

ఇంటర్ పరీక్షలలో

అవాంతరాలు లేకుండా కట్టుదిట్టమైన చర్యలు

కలెక్టర్ రంజిత్ బాషా

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ఇంటర్మీడియట్ పరీక్షలలో అవాంతరాలు, చూచి రాతలు జరగకుండా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అన్నారు. బాపట్ల జూనియర్ కళాశాలలోని ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ మంగళవారం పరిశీలించారు. ఆ పరీక్షా కేంద్రంలో పరీక్ష నిర్వహణపై ఆయన ఆరా తీశారు. 368 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా, ఐదుగురు గైర్హాజరయ్యారని ఆ కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ కష్టకుమారి కలెక్టర్ దృష్టికి తెచ్చారు. చూచి రాతలకు ఎలాంటి అవకాశమియ్యరాదని కలెక్టర్ స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రాలలో పరీక్షలు రాసే విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా చూడాలన్నారు. ఉష్ణోగ్రతలు పెరుగుతున్నందున విద్యార్థులకు తాగునీరు అందుబాటులో ఉంచాలన్నారు. జిల్లావ్యాప్తంగా అన్ని పరీక్ష కేంద్రాలలో ఇంటర్మీడియట్ పరీక్షలు సమర్థంగా నిర్వహించాలని ఆదేశించారు. ఆయన వెంట ఇంటర్మీడియట్ బోర్డ్ ఆర్ ఐ ఓ యర్రయ్య, బాపట్ల మండల తహసిల్దార్ శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో 'మహా సూర్యవందనం'

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

కలెక్టర్ ఏ.ఎస్.దినేష్‌కుమార్ నేతృత్వంలో ఇటీవల విద్యార్థులు చేపట్టిన మహా సూర్యవందనం కార్యక్రమం భారత టాలెంట్ వరల్డ్ రికార్డ్స్, లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు సంపాదించింది. కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ ఉత్తర్వుల మేరకు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఒంగోలు హెచ్‌సిఎం బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో డిఇఒ డి.సుభద్ర మాట్లాడారు. తాను బాధ్యతలు చేపట్టిన తర్వాత ఇంత మహత్తర కార్యక్రమం చేపట్టిన కలెక్టర్‌కి ధన్యవాదాలు తెలియజేశారు. తరువాత త్రోవగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, కరవది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, ఉలిచి జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలలో విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేశారు.

పేర్నమిట్టలో ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్



మెడికల్ క్యాంప్‌నకు హాజరైన ప్రజలు

స్థానిక 40వ డివిజన్ పేర్నమిట్టలో చైతన్య కార్డియాక్ సెంటర్ హాస్పిటల్ వారి సహకారంతో స్థానిక కార్పొరేటర్ తేళ్ల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో 700 మందికి పైగా ప్రజలు పాల్గొని గుండె, షుగర్, కంటి పరీక్షలు చేయించుకున్నారు. పలువురికి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో స్థానిక వైసిపి నాయకులు వి కొండారెడ్డి, జిగురు వెంకటేష్‌రెడ్డి, కొండల నారాయణ, కొనతం వెంకటరెడ్డి, కాశిరెడ్డి, జి బాలకోటయ్య, బుట్టి కార్తీక్, టి సుమన్ పాల్గొన్నారు.

బ్యూటీపార్లర్‌పై ఉచిత శిక్షణ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

రూడ్ సెట్ సంస్థలో మహిళలకు బ్యూటీపార్లర్‌పై ఉచిత శిక్షణ ఈ నెల 18 నుంచి ఇస్తున్నట్లు సంస్థ డైరెక్టర్ శ్రీ ప్రతాప్ రెడ్డి తెలిపారు. ఈ శిక్షణకు ఉమ్మడి ప్రకాశం జిల్లాకు చెందిన గ్రామీణ ప్రాంతంలోని 18 సంవత్సరాల నుండి 45 సంవత్సరాలలోపు వయస్సు ఉన్న మహిళలు అర్హులని తెలిపారు. రేషన్ కార్డు, ఆధార్ కార్డు కలిగి ఉండాలని, శిక్షణ కాలంలో శిక్షణతో పాటు ఉచిత భోజన, వసతి సౌకర్యం కల్పిస్తామన్నారు. పేర్లు నమోదుకు 9492583484 నెంబర్‌ను సంప్రదించాలని ఆయన కోరారు.

20న చలో ఒంగోలు కరపత్రం ఆవిష్కరణ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

మాదిగ చర్మకారులు, డప్పు కళాకారుల అభివృద్ధి పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎండగడుతూ ఈ నెల 20న చలో ఒంగోలు కార్యక్రమం చేపడుతున్నట్లు మాదిగ చర్మ కారులు, డప్పు కళాకారుల దండోరా వ్యవస్థాపక అధ్యక్షుడు జంగ్రాజుపల్లి ఆంజనేయులు మాదిగ తెలిపారు. స్థానిక అంబేద్కర్ భవనంలో మంగళవారం కార్యక్రమ కరపత్రం ఆవిష్కరించారు. కార్యక్రమంలో బి.నాగేశ్వరరావు, గడ్డం ఏసుబాబు, కె.సాంబశివరావు, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో

సులభంగా ఓటు వేసేలా ఏర్పాట్లు

కలెక్టర్ రంజిత్‌బాషా

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా



పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న కలెక్టర్ రంజిత్‌బాషా

ఓటర్లు సులభంగా ఓటు వేసేలా పోలింగ్ కేంద్రాలను ఉంచాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా తెలిపారు. పట్టణంలోని బాపట్ల ఆర్ట్స్ కాలేజి ప్రాంగణంలోని ఐదు పోలింగ్ కేంద్రాలు, మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ఎనిమిది పోలింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ మంగళవారం పరిశీలించారు. సంబంధిత పాఠశాల, కళాశాల భవనాలలో ఆయన కలియతిరిగారు. ర్యాంప్ వంటి సౌకర్యాలపై అధికారులతో ఆయన మాట్లాడి, వివరాలు అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రాలలో కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందని జిల్లా కలెక్టర్ చెప్పారు. పార్లమెంటు, ఏపీ శాసనసభ 2024 సాధారణ ఎన్నికలు త్వరలో జరగనున్నాయని తెలిపారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు యంత్రాంగం కసరత్తు చేస్తుందన్నారు. సమస్యాత్మక, తీవ్ర సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల గుర్తింపు ప్రక్రియ చేపట్టామన్నారు. ఒకే ప్రాంతంలో మూడు లేదా ఐదు కేంద్రాలకు మించి పోలింగ్ కేంద్రాలు ఉంటే పూర్వ పరిస్థితులను అధికారులు పరిగణనలోకి తీసుకోవాలన్నారు. ప్రభావితం చేసిన సంఘటనలు, గత ఓటింగ్ సరళి ఆధారంగా సదరు పోలింగ్ కేంద్రాన్ని మాత్రమే తీవ్ర సమస్యాత్మక పోలింగ్ కేంద్రంగా గుర్తించాలన్నారు. అలాంటి కేంద్రాల వద్ద పటిష్టమైన భద్రత కొరకు ప్రణాళికలు రూపొందించి నివేదిక పంపాలన్నారు. రిజర్వ్ ఈవీఎంలు, మాక్ పోలింగ్ ఈవీఎం యంత్రాలను భద్రపరచడానికి జిల్లా కేంద్రమైన బాపట్ల మున్సిపల్ ఉన్నత పాఠశాల భవనంలో స్ట్రాంగ్ రూమ్ లను సిద్ధం చేయాలన్నారు. ఆ పాఠశాల ఆవరణలోనే పదో తరగతి స్పాట్ వాల్యుయేషన్ సెంటర్ ఏర్పాటుపై అధికారులతో చర్చించారు. ఆయన వెంట జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణ, మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, తహసిల్దార్ శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

'భవిష్యత్‌కు గ్యారెంటీ' కరపత్రాలు పంపిణీ

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

భవిష్యత్ గ్యారెంటీ టిడిపితోనే సాధ్యమని టిడిపి నియోజకవర్గ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు అన్నారు. యర్రగొండపాలెం మండలంలోని పందివానిపల్లి గ్రామంలో మంగళవారం బాబు షూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఇంటికీ తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎరిక్షన్‌బాబు మాట్లాడుతూ మహిళలకు టీడీపీ ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టోలోని అంశాలపై అవగాహన కల్పించారు. తల్లికి వందనం ద్వారా ఇంట్లో చదువుతున్న ప్రతి ఒక్కరికీ ఏటా రూ.15 వేలు, ఆడబిడ్డ నిధి ద్వారా ప్రతినెలా రూ.1500, అన్న దాతలకు ఏటా రూ.20 వేలు ఇస్తామన్నారు. గ్రామ ప్రజలకు షూరిటీ బాండ్లను అందజేశారు. కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ చేకూరి సుబ్బారావు, నాయకులు చిట్యాల వెంగళరెడ్డి, తోటా మహేష్ నాయుడు, షేక్ మస్తాన్‌వలి, ఒంగోలు ఆదిరెడ్డి, కాయకాసుల సుబ్బయ్య, షేక్ వలి, కంచర్ల సత్యనారాయణ గౌడ్, భాస్కర్, వెంకట్రావుగౌడ్ పాల్గొన్నారు.

ఘనంగా 'సత్య' జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-శింగరాయకొండ



భారీ కేకును కట్ చేస్తున్న దామచర్ల సత్య

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి దామచర్ల సత్యనారాయణ జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఒంగోలులోని ఆయన నివాసం నుంచి భారీ ర్యాలీగా శింగరాయకొండకు చేరుకున్నారు. కందుకూరు రోడ్డు వద్ద అభిమానులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. బాలాజీనగర్ వద్ద తెలుగుదేశం పార్టీ జెండాను సత్య ఎగరవేసి. అక్కడ నుంచి జనసేన కార్యాలయం వద్ద కేకును కట్ చేశారు. కందుకూరు రోడ్డు వద్ద విగ్రహాలకు పూలమాలలు వేశారు. మధ్యలో భారీ గజమాలతో దేవిశ్రీ ఫుడ్స్ వద్ద సత్యను సత్కరించారు. అక్కడ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకుల సమక్షంలో పుట్టినరోజు సందర్భంగా భారీ కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా దామచర్ల సత్య మాట్లాడుతూ కొండపి నియోజకవర్గంలో వైసీపీలో నలుగురు ఇన్‌ఛార్జిలు మారినా టిడిపిలో స్వామి ఒక్కడే పోరాటం చేస్తున్నారన్నారు. సంగమేశ్వరం ప్రాజెక్టును పూర్తి చేసే బాధ్యత తీసుకుంటామన్నారు. ఆయనకు ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసరెడ్డి తనయుడు యువ పారిశ్రామికవేత్త మాగుంట రాఘవరెడ్డి బెల్లం సత్యనారాయణతో కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మూలగుంటపాడు గ్రామంలోని చిగురుపాటి శేషగిరి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని దామచర్ల సత్యనారాయణ, శాసనసభ్యులు డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, టిడిపి సీనియర్ నాయకులు దామచర్ల పూర్ణచంద్రరావు ఆధ్వర్యంలో ప్రారంభించారు.

కొండపి: దామచర్ల కుటుంబం గత 30 సంవత్సరాలుగా ప్రజా సేవకే అంకితమైందని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య తెలిపారు. మంగళవారం దామచర్ల సత్య జన్మదినాన్ని పురస్కరించుకుని అభిమానులు, పార్టీ శ్రేణులు కొండపి మండలం పెట్లూరు గ్రామంలో ఏర్పాటు చేసిన పలు కార్యక్రమాల్లో స్థానిక ఎమ్మెల్యే స్వామితో పాటు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్య కేక్ కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు. కార్యక్రమంలో బత్తుల నారాయణస్వామి, చాగంరెడ్డి నరసారెడ్డి, చింతల వెంకట్రావు, వీరాభోగు వసంతరావు, పెట్లూరు నాయకులు ఆరె తోటి బాబురావు, మూలే రామారావు, బొల్లినేని నరసింహం, కందిమళ్ల లక్ష్మీనారాయణ, గుచ్చుల శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు.



కొండపిలో కేక్ కట్ చేస్తున్న దామచర్ల సత్య



సత్యకు శుభాకాంక్షలు చెబుతున్న రాఘవరెడ్డి

దళితుల భూమి ఆక్రమణపై ఫిర్యాదు

ఎస్సీ కమిషన్ ఆదేశంతో కేసు నమోదు చేసిన సీఐ కృష్ణయ్య


అట్రాసిటీ కేసు ఎఫ్ఐఆర్ తీసుకుంటున్న దళిత నేతలు

ప్రజాశక్తి - అద్దంకి

దళిత మహిళ భూమి కబ్జా చేసేందుకు ప్రయత్నించిన అగ్రకుల నిందితులపై సిఐ కృష్ణయ్య క్రైమ్ నెంబర్ 90/24గా ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేశారు. ఫిబ్రవరి 20న ఘటన జరిగితే మార్చి 4 కేసు నమోదు చేశారు. మాల మహానాడు అధ్యక్షులు దారా అంజయ్య ఆధ్వర్యంలో ఆబోతు విమలమ్మ, ఆమె కుటుంబ సభ్యులు మంగళవారం అద్దంకి పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఎఫ్ఐఆర్ తీసుకున్నట్లురు దారా అంజయ్య తెలిపారు. నేరం జరిగి 14 రోజులైన ఎస్సీ ఎస్టీ యాక్టులో లేని రూల్స్ చెప్పి సిఐ కేసు నమోదు చెయ్యలేదని అన్నారు. బాధితులు ఈ విషయాన్ని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. దీంతో నీలం నాగేంద్రరావు సీఐతో మాట్లాడారని అన్నారు. ఒకే వివాదంపై, ఒకే బాధితుడు రెండు వేర్వేరు సందర్భాల్లో ఇచ్చిన ఫిర్యాదులకు సంబంధించి రెండో సారి ఇచ్చే ఫిర్యాదుపై ఎస్సీ, ఎస్టీ కేసు కట్టకూడదని సీఐ కొత్త చట్టం చెప్పారని అన్నారు. 107కింద బైండోవర్ చేపిస్తానని ఒకసారి, ట్రస్ పాస్ కింద కేసు కడతానని మరోసారి చెప్పారని అన్నారు. ల్యాండ్ గ్రాబింగ్‌తో పాటు ఎస్సీ, ఎస్టీ యాక్ట్ వస్తుందని, పంట నష్టం ఫోటోలు కూడా సిఐకి ఇచ్చి కేసు నమోదు చేయాలని నాగేంద్ర కోరారన్నారు. లీగల్ ఒపీనియన్ కోసం పబ్లిక్ ప్రాసిక్యూటర్‌కు పంపిస్తానని సిఐ కాలయాపన చేశారన్నారు. దీంతో బాధితురాలు విమలమ్మతో ఈనెల 1న బాపట్ల ఎస్పీ వకుల్ జిందాల్ వద్ద కేసు పూర్వాపరాలు, సీఐ వైఖరి గురించి నాగేంద్రం మాట్లాడి కేసు నమోదు చేయించాలని కోరారని అన్నారు. స్పందించిన ఎస్పీ చీరాల డిఎస్పి బేతపూడి ప్రసాద్‌ను కేసు నమోదు చేయించాలని ఆదేశించారని అన్నారు. చీరాల డిఎస్పి బేతపూడి ప్రసాద్ ఫోన్లో అద్దంకి సీఐని ఎస్సీ, ఎస్టీ కేసు ఎందుకు కట్టలేదని ప్రశ్నిస్తే, పిపి ఒపీనియన్ కోసం లెటర్ రాశానని చెప్పగా, పిపితో నీకేం పని, పీపీని నాతో మాట్లాడించమని, ఎస్సీ, ఎస్టీ కేసు రెండోసారి కట్టకూడదని రూల్స్ ఏమైనా ఉన్నాయా? అని నిలదీసారని అన్నారు. డీఎస్పీ దగ్గర కూడా సీఐ అగ్రకుల నిందితులకు వత్తాసు పలికి, క్రిమినల్ కేసు కట్టకుండా, భూ కబ్జాని భూ వివాదంగా మలిచి చీరాల ఆర్డీఓ కోర్టుకు పంపిస్తున్నానని అద్దంకి సీఐ చెప్పారని అన్నారు. ఆదివారం ఒంగోలు వచ్చిన ఎస్సీ కమిషన్ చైర్మన్ విక్టర్ ప్రసాదును కలిసి కృష్ణయ్య వైఖరిపై ఫిర్యాదు చేశానన్నారు. స్పందించిన చైర్మన్ విక్టర్ ప్రసాద్ సీఐకు ఫోన్ చేసి మాట్లాడారన్నారు. ఒకే ఫిర్యాదుదారు రెండు కేసులు పెట్టకూడదని చెప్పావంట, ఏ రూల్ ప్రకారం కేసు కట్టకూడదో తనకు చెప్పాలని చైర్మన్ సీఐని ప్రశ్నించారు. తాను స్వతహాగా లాయర్నని, తనకు రూల్స్ తెలుసని, కేసు కట్టి ఎఫ్ఐఆర్ తన ఆఫీసుకు పంపాలని ఆదేశించారని అన్నారు. దీంతో 14రోజుల పాటు అగ్రకుల నిందితులపై కేసు కట్టకుండా అడ్డుపడిన అద్దంకి సీఐ దళిత నేత నీలం నాగేంద్రరావు ఫిర్యాదు, ఎస్సీ కమీషన్ చైర్మన్ విక్టర్ ప్రసాద్ ఆదేశాలతో గత్యంతరం లేక ఆబోతు విమలమ్మ పొలంలో పంట ధ్వంసం చేసిన ఆలోకం హరిబాబు తదితరులపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేశారని అన్నారు. అద్దంకి పోలీస్ స్టేషన్ ముందు బాధితులు విమలమ్మ, ఆమె భర్త వెంకటేశ్వర్లు, దళిత నాయకులు కాకుమాను రవి, రంజిత్, యరమోతు నారాయణ, యరమాల శ్రీనుతో కలసి అంజయ్య ఎఫ్ఐఆర్ కాపీని విలేకరులకు చూపించారు.


మాట్లాడుతున్న డిఎస్‌పి టి మురళీకృష్ణ

సన్నద్ధతతో ఉండాలి

ప్రజాశక్తి - రేపల్లె

గ్రామాల్లో ప్రశాంత వాతా వరణంలో ఎన్నికలు జరిగేలా సీఐలు, ఎస్ఐలు ముందస్తు చర్యలు చేపట్టాలని డీఎస్పీ టి మురళీకృష్ణ సూచించారు. పట్టణంలోని ప్రత్తిపాటి సీతారామ యోగిని కళ్యాణ మండపంలో రేపల్లె సబ్ డివిజన్ పరిధిలోని సీఐలు, ఎస్ఐలతో ఎన్నికల సన్నద్ధతపై మంగళవారం నిర్వ హించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టణాలు, గ్రామాల్లో నిఘా పటిష్ఠం చేయాలన్నారు. వాహనాల తనిఖీలు పెంచి మద్యం, నగదు అక్రమ రవాణాను అడ్డుకోవాలని అన్నారు. పోలీసు అధికారులు, సిబ్బంది నిష్పక్షపాతంగా పని చేయాలని చెప్పారు. సీసీ కెమెరాలను వినియోగంలోకి తీసుకు రావాలని అన్నారు. సారా, మద్యం అక్రమ నిల్వలు, అమ్మకాలు చేసే వారిపై కేసులు నమోదు చేసి కఠినంగా వ్యవ హరించాలని పేర్కొన్నారు. రౌడీషీటర్లు, అసాంఘిక శక్తుల కదలికలపై నిఘా పెంచాలని కోరారు. కోడ్ ఆఫ్ కండక్ట్ రూల్స్ పాటించాలని అన్నారు. ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలించి నిస్పక్షపాతంగా, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని అన్నారు. ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రశాంత వాతావరణం కల్పించాలని అన్నారు. బ్యాలెట్ పేపర్లు, ఇవిఎం, వివిపిఏటి ఇతర పోలింగ్ మెటీరియల్‌లకు భద్రత ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. పోలింగ్ స్టేషన్ల వద్ద తగిన సౌకర్యాలు కల్పించి భద్రతా పరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. గత ఎన్నికల్లో నేరాలకు పాల్పడిన వారిపై, చెడునడత కలిగిన వ్యక్తులపై నిఘా ఉంచాలని అన్నారు.


వైసీపీలో చేరిన వారితో మాట్లాడుతున్న అశోక్ బాబు

పెదపులివర్రు నుండి వైసీపీలో చేరిక

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలంలోని పెదపులివర్రు పంచాయతీలో గల సుమారు ఏడు గ్రామాల నుండి టిడిపికి చెందిన 20 కుటుంబాలు వైసీపీలో ఎంపీపీ లలిత కుమారి ఆధ్వర్యంలో చేరారు. అమర్తలూరు మండలం కూచిపూడిలో గల వైసీపీ ఇన్చార్జి వరికూటి అశోక్ బాబు నివాస గృహం వద్ద ఆయన సమక్షంలో వైసిపి కండువాలు కప్పుకున్నారు. వీరిని అశోక్ బాబు సాదరంగా వైసిపిలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. సచివాలయం, వాలంటరీ వ్యవస్థలతో పరిపాలనను ప్రజలకు చేరువ చేసినట్లు చెప్పారు. సంక్షేమ పథకాలు అమలు, అభివృద్ధిలో వినూత్నంగా పనిచేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అనుకూలంగా లేనప్పటికీ సంక్షేమ పథకాల అమలులో ఎటువంటి లోటు లేకుండా చేస్తున్నట్లు చెప్పారు. రైతు బరోసా కేంద్రాలతో వ్యవసాయ ఉత్పత్తుల అమ్మకాలపై రైతులకు బరోసా కల్పించినట్లు చెప్పారు. ఇంగ్లీషు మీడియం ప్రవేశపెట్టడంతోపాటు నాడు, నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా అభివృద్ధి చేసినట్లు చెప్పారు. వైసీపీలో చేరిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం లభిస్తుందని అన్నారు. రానున్న ఎన్నికల్లో సిఎంగా జగన్మోహన్‌రెడ్డిని మరోసారి గెలిపించుకు నేందుకు కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. వేమూరు నుండి తనను గెలిపించాలని కోరారు. కుల, మతాలకు అతీతంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వైసీపీలో చేరుతున్నట్లు పేర్కొన్నారు. వైసిపి గెలుపుకు పనిచేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు నాగమల్లేశ్వరరావు, దున్న మధు, జోషికాంత్, మాజీ ఎంపీటీసీ జంపని ముని లక్ష్మి పాల్గొన్నారు.

సమన్వయంతో పనిచేయాలి

ప్రజాశక్తి - అద్దంకి

శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి, శ్రీ లక్ష్మి నృసింహ స్వామి వార్ల 69వ వార్షిక తిరునాళ్ల అధికారుల సమన్వయంతో విజయవంతం చేయాలని చీరాల ఆర్‌డిఓ సూర్యనారాయణరెడ్డి సూచించారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన సింగరకొండ క్షేత్రంలో వేంచేసి ఉన్న శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి క్షేత్ర పాలకులు శ్రీ లక్ష్మి నృసింహ స్వామి 69వ వార్షిక తిరునాళ్ళ మహోత్సవం ఈ నెల 23నుండి 25వరకు జరుగుతుందని తెలిపారు. స్థానిక సింగర క్షేత్రంలోని టిటిడి కళ్యాణ మండపంలో అధికారులతో ప్రత్యేక సమావేశం మంగళవారం నిర్వహించారు. రాష్ట్రంలో ఎన్నికల కోడ్ త్వరలో వస్తుందన్నారు. తరువాత ప్రవర్తనా నియమావళి అమలులోకి వస్తుందని తెలిపారు. ఏపిఎస్ఆర్టిసి బస్సులపై రాజకీయ పార్టీల ప్రకటనలు ఉండరాదని తెలిపారు. భక్తుల సౌకర్యార్థం బస్సు ప్రయాణాల్లో దాతల సహకారం తీసుకోవద్దని కోరారు. తిరునాళ్ళ జరిగే మూడు రోజులు ఎన్నికల కోడ్ అమలులో ఉంటుందని తెలిపారు. 25న సోమవారం ప్రధాన తిరునాళ్లు జరుగుతాయని తెలిపారు. ఆ రోజున పెద్ద ఎత్తున భక్తులు స్వామి వారిని దర్శించుకునేందుకు వస్తారని తెలిపారు. అదే రోజు సాయంత్రం విద్యుత్ ప్రభల ఏర్పాట్లు ఉంటాయని అన్నారు. ఆ ప్రభలపై సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతున్నందున ఆ ప్రభలపై ఎలాంటి రాజకీయ జెండాలు, పార్టీ పరమైన కార్యక్రమాలకు అనుమతులు ఉండవని తెలిపారు.


సింగరకొండ తిరుణాల పోస్టర్ విడుదల చేస్తున్న ఆర్‌డిఒ

వాటిని పూర్తిగా అరికట్టాలని పోలీసులను కోరారు. మున్సిపల్, పంచాయతీ, రెవెన్యూ శాఖ వాళ్ళు ఒకరికొకరు కో ఆర్డినేషన్ చేసుకొని శానిటేషన్‌పై దృష్టి సారించాలని కోరారు. ప్రతి రోజూ బ్లీచింగ్ చల్లాలని సూచించారు. స్వామి దర్శనంకు వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని చెప్పారు. క్యూ లైన్లను పకడ్బందీగా ఏర్పాటు చేయాలని అన్నారు. మరోసారి సమన్వయ సమావేశం ఉంటుందని తెలిపారు. అనంతరం పోస్టర్ ఆవిష్కరించారు. సమావేశంలో ఆలయ ఈఓ టి సుభద్ర, చీరాల డిఎస్‌పి బేతపూడి ప్రసాద్, సిఐ పి కృష్ణయ్య, శ్రీ లక్ష్మి నృసింహ స్వామి ఆలయ ఈఓ కోటిరెడ్డి, విద్యుత్ ఈఈ నల్లూరి మస్తానరావు, తహశీల్దారు. మున్సిపల్ కమిషనర్, ఆర్టీసీ డిఎం బి రామమోహనరావు, అగ్నిమాపక అధికారి ఆంజనేయులు, అబ్కారీ శాఖ అధికారి, మోదేపల్లి ఎంపిహెచ్ఓ డాక్టర్ నవ్యరెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరెడ్డి, శంకర్ పాల్గొన్నారు.


సమావేశంలో మాజీ మంత్రి నక్క ఆనందబాబు

నేడు ఎన్నికల శంఖారావం

ప్రజాశక్తి - వేమూరు

కొల్లూరు మండలం చిలుమూరు గ్రామం నుండి 2024 ఎన్నికల సమర శంఖారావాన్ని బుధవారం నుండి ప్రారంభిస్తున్నట్లు మాజీ మంత్రి నక్కా ఆనందబాబు తెలిపారు. కొల్లూరు ఎంప్లాయిస్ రిక్రియేషన్ హాల్లో మంగళవారం ఏర్పాటు చేసిన టిడిపి నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల సమర శంఖారావాన్ని బుధవారం ఉదయం చిలుమూరు గ్రామ వేణుగోపాలస్వామి దేవస్థానం నుండి ప్రారంభించనున్నట్లు తెలిపారు. టిడిపి, జనసేన సమన్వయంతో ఉమ్మడి అభ్యర్థిగా తాను పోటీ చేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గ స్థాయిలో ఆయా మండలాల నుండి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు మైనేని మురళీకృష్ణ, కనకాల మధుసూధన ప్రసాద్, తూనుగుంట్ల సాయిబాబా, జొన్నలగడ్డ విజయబాబు పాల్గొన్నారు.

'భిన్నత్వంలో ఏకత్వం' నినాదంతో ప్రదర్శన

ప్రజాశక్తి - భట్టిప్రోలు

భారతదేశ సంస్కృతి, సాంప్రదాయాలను ప్రపంచ దేశాలకు తెలియజేసే విధంగా మండలంలోని ఐలవరం జెడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రదర్శించారు. భిన్నత్వంలో ఏకత్వం అనే నినాదంతో పాఠశాల్లో మంగళవారం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని ఇంగ్లాండ్ లోని సౌత్ బ్యాంకు యూనివర్సిటీలో జాగ్రఫీ బోధించే ఉపాధ్యాయురాలు ఎలిమి రాబెల్ జూమ్ ద్వారా వీక్షించారు. భారతదేశ సంస్కృతి, సాంప్రదాయాలు పాశ్చాత్య దేశాలకు ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. నిత్యం ఐలవరం ఉన్నత పాఠశాల విద్యార్థులతో స్కైప్ ద్వారా ఉత్తర, ప్రత్యుత్తరాలు చేపడుతూ ఉంటారు. విద్యార్థులు ఆంగ్ల భాషపై పట్టు సాధించి మన సంస్కృతి, సాంప్రదాయాలను ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పేందుకు ఐలవరం విద్యార్థులు సిద్ధం కావాలని సూచించారు. కార్యక్రమాలను ప్రపంచ దేశాలకు చాటి చెబుతున్న ఐలవరం ఉన్నత పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయులు వచ్చారు హరికృష్ణ అభినందనీయులని తెలిపారు.


గీతాలాపన చేస్తున్న ఐలవరం విద్యార్థులు

పాఠశాల విద్యార్థులకు ఆంగ్ల బాషపై ఆసక్తిని పెంచేందుకు ప్రపంచంలోని వివిధ దేశాల ఉపాధ్యాయులు, విద్యార్థులతో ఆన్‌లైన్లో మాట్లాడిస్తూ విద్యార్థులను ప్రోత్సహిస్తున్నారు. ఆంగ్ల బాషపై ఆయన చేస్తున్న కృషికి ప్రపంచ స్థాయి అవార్డుల జాబితాలో చోటు సంపాదించుకోవడం అభినందనీయమని పేర్కొన్నారు. ఇక్కడి విద్యార్థులను ప్రపంచ స్థాయిలో ఉపాధ్యాయులు, విద్యార్థులతో పరిచయం చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఎం మాచర్ల మోహనరావు పాల్గొన్నారు.


ఎండియు వాహనదారులతో తహసిల్దార్ బ్రహ్మయ్య

అక్రమాలు జరిగితే కఠిన చర్యలు

ప్రజాశక్తి - చెరుకుపల్లి

స్టేషన్ పంపిణీ సక్రమంగా జరగాలని, ఎటువంటి అవకతవకలు జరిగిన కఠిన చర్యలు తీసుకుంటామని తహశీల్దారు బ్రహ్మయ్య హెచ్చరించారు. స్థానిక తహశీల్దారు కార్యాలయంలో రేషన్ డీలర్లు, ఎండియు వాహనదారులతో మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పేద ప్రజల కొరకు ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ఉచిత బియ్యం పంపిణీ పథకాన్ని నిర్వీర్యం చేయకుండా సక్రమంగా పంపిణీ చేయాలని అన్నారు. రేషన్ డీలర్లు, ఎండియూలు అవగాహనతో ప్రజలందరికీ సక్రమంగా పంపిణీ చేయాలని ఆదేశించారు. ఎటువంటి ఫిర్యాదులు వచ్చినా విచారణ జరిపి వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో డిప్యూటీ తహశీల్దారు, రేషన్ డీలర్లు, ఎండియు వాహనదారులు పాల్గొన్నారు.

నత్తనడకన ప్రభుత్వ ప్రాధాన్యతా భవన నిర్మాణాలు

- జిల్లాలో మంజూరైన ప్రభుత్వ భవనాలు - 1345
- నిర్మాణాలు మొదలు పెట్టినవి - 572
- మొదలు కాక రద్దు అయిన భవనాలు - 773
- పూర్తి అయిన భవనాలు - 306
- ప్రారంభానికి నోచుకున్నవి - 271

నిర్మాణాలకు నోచుకోక రద్దుల పద్దులో చేరిన ప్రభుత్వ భవనాలు

ప్రజాశక్తి -బాపట్ల జిల్లా

రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ప్రభుత్వ పాలనను ప్రజలకు మరింత దగ్గర చేయాలనే ఆలోచనతో సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చింది. ఇందుకోసం సచివాలయ భవనాలు, రైతు భరోసా కేంద్రాలు, విలేజ్ హెల్త్ క్లినిక్‌లు, బల్క్ మిల్క్ కూలింగ్ యూనిట్‌లు, డిజిటల్ లైబ్రరీల భవన నిర్మాణాలకు శ్రీకారం చుట్టింది. పంచాయితీల్లో ఉన్న జనాభా ఆధారంగా నాలుగేళ్ళ క్రితం మొత్తంగా 1,345 ప్రభుత్వ భవనాల నిర్మాణాలకు మంజూరులు జరిగాయి.కాని పలు రకాల కారణాలతో 572 భవన నిర్మాణాల పనులు మాత్రమే మొదలుపెట్టారు. 773 భవననిర్మాణాలు రద్దుల పద్దులో చేరాయి. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో 306 భవన నిర్మాణాలను పూర్తి చెయ్యగలిగారు.మొత్తంగా ఇప్పటివరకు 271 ప్రభుత్వ భవనాలు ప్రారంభానికి నోచుకున్నాయి.

రాష్ట్రప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతగా భావించి నాలుగేళ్ళ క్రితం మంజూరు చేసిన వివిధ ప్రభుత్వ భవనాల నిర్మాణాలు నిధుల లేమి కారణంగా కుంటినడకన సాగాయి. భారీ ఎత్తున సచివాలయాల వారీగా ప్రభుత్వ భవనాల నిర్మాణం కోసం నిధులు మంజూరు చేస్తున్నట్లు అప్పట్లో చెప్పడంతో అత్యధిక శాతం అధికార పార్టికి చెందిన ప్రజా ప్రతినిధులు, నేతలు ఈ భవనాల నిర్మాణా నికి పూనుకున్నారు.తమ వద్ద ఉన్న సొమ్ముతో పాటు వడ్డీకి అప్పులు తెచ్చి నిర్మాణాలు ప్రారంభించారు. కాని బిల్లుల మంజూరు



విజయనగర్ కాలనిలో అసంపూర్ణగా ఉన్న ప్రభుత్వ భవనాలు

లో విపరీత జాప్యం చోటు చేసుకుంది. భవనాల నిర్మాణాలు ప్రారంభం అయినప్పటి నుంచి విడతల వారీగా బిల్లులు మంజూరు కావలసి ఉంది. కాని ఒక్కొక్క బిల్లుకు 8 నెలల నుంచి 10 నెలల వరకు జాప్యం జరిగింది. సదరు ప్రభుత్వ భవనాల నిర్మాణాలు చేపట్టిన వారు అప్పుల పాలై ఇబ్బందులు పడిన నేపధ్యంలో తాము మొదలు పెట్టిన పనులను నిలిపి వేశారు. కొత్తగా ఎవరు భవననిర్మాణాలు చేపట్టేందుకు ముందుకు రాలేదు. ఈకారణంగా మంజూరై ప్రభుత్వ భవనాల్లో 773 నిర్మాణాలను రద్దు చేశారు.

జిల్లాలో రూ.149.29కోట్ల నిధుల అంచనాలతో 401 గ్రామ సచివాలయాల భవనాల నిర్మాణం కోసం శ్రీకారం చుట్టారు. కాని ఇందులో 271 భవనాల నిర్మాణాలు మాత్రమే మొదలు పెట్టారు.మొదలు పెట్టిన వాటిలో 164 భవనాలు మాత్రమే పూర్తి అయ్యాయి .రైతు భరోసా కేంద్రాలను రూ 69.53 కోట్ల అంచనాలతో 315 మంజూరు చేశారు. 148 భవనాలు మాత్రమే నిర్మాణానికి నోచుకున్నాయి. ఇప్పటికి 83 మాత్రమే పూర్తి అయ్యాయి. గ్రామీణ ఆరోగ్య కేంద్ర భవనాల నిర్మాణాలు రూ.60.65 కోట్ల అంచనాలతో 343 మంజూరు అయ్యాయి. ఇందులో 153 భవనాల నిర్మాణాలు మొదలు పెట్టారు. ఇందులో 59 భవనాలు మాత్రమే పూర్తి అయ్యాయి.జిల్లాలో పాల సేకరణ కేంద్ర భవనాలు (బల్క్ మిల్క్ కూలింగ్ యూనిట్) రూ.25.80కోట్ల అంచనాలతో 136మంజూరు అయినట్లు గతంలో ప్రకటించారు. వీటిలో 44 భవనాల నిర్మాణాలు ప్రభుత్వ నిధులతో నిర్మించాల్సి ఉండగా మరో 99 భవనాలను అమూల్ సంస్థ నిర్మించాల్సి ఉంది. ఈ భవనాల నిర్మాణాలు ఏమి ప్రారంభం కానందున ఇవన్ని రద్దుల పద్దులో చేరాయి. అలానే జిల్లాలో డిజిటల్ లైబ్రరీల కోసం రూ.23.72 కోట్ల అంచనాలతో 150 భవనాలు నిర్మించాల్సి ఉంది. పంచాయితీరాజ్ శాఖ నెలవారీగా ఇచ్చే నివేదికల్లోంచి పాల సేకరణ కేంద్ర భవనాలు,డిజిటల్ లైబ్రరీల అంశాన్ని తొలగించారు. దీంతో అవన్ని రద్దు అయినట్లుయింది. మొదట్లో మంజూరు అయిన అన్ని ప్రభుత్వ ప్రాధాన్యతా భవనాల నిర్మాణాలను పూర్తి స్థాయిలో నిర్మించాలని ప్రభుత్వం భావించింది.కాని బిల్లుల చెల్లింపుల్లో జాప్యం వలన అత్యధిక భవన నిర్మాణాలు నిలచిపోయాయి.జిల్లా స్థాయి సమీక్షల్లో మొదలు కాని భవనాల అంశం సమస్యగా మారడంతో వాటిని లెక్కల్లో నుంచి తీసేసి పనులు మొదలు పెట్టిన భవనాలను మాత్రమే పరిగణన లోకి తీసుకుంటువచ్చారు. ఈ కారణంగా నాలుగేళ్ళ క్రితం మంజూరు అయిన 1,345 ప్రభుత్వ భవనాల్లో 773 భవనాలు రద్దు అయినట్లుగా అయింది. వైసిపి ప్రభుత్వ హయాంలో 572 భవనాలు నిర్మాణాలు ప్రారంభించి వాటిలో 306 భవనాలు పూర్తి అయినట్లు, 271 భవనాలు ప్రారంభించినట్లు, ఇంకా 35 భవనాలు నిర్మాణాలు జరగాల్సి ఉన్నట్లు తుది లెక్కలు తేల్చారు.

ప్యాకేజీ సంగతేంటి?

మునుగుతున్నా.. తేల్చేది ఎన్నడో..

ప్రజాశక్తి-మార్కాపురం

'పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు' నిర్మాణం కోసం ఎందరో త్యాగం చేశారు. ప్రాజెక్టు రాకతో వెనుకబాటుకు గురైన ప్రజానీకం బాగుపడతారని, పశ్చిమ ప్రకాశం అభివృద్ధిని కోరుకున్నారు ఇక్కడి నిర్వాసితులు..! మంచి మనసుతో కన్నతల్లి లాంటి ఉన్న ఊరిని.. నివాసం ఉంటున్న ఇంటిని.. తరతరాలుగా సాగు చేసుకుంటున్న భూమిని వదిలి వెళ్లేందుకు నిర్వాసితులు సిద్ధమయ్యారు. ఇది నిజంగా త్యాగమే.. ప్రభుత్వాలు మారినా.. పాలకులు మారినా.. నిర్వాసితుల త్యాగాలకు ఫలితం నేటికీ దక్కలేదు.. వెలిగొండ ప్రాజెక్టు పనులు పూర్తయ్యాయని, ప్రాజెక్టులో కీలకమైన సొరంగ మార్గాలను ప్రారంభించేందుకు సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పెద్దదోర్నాల మండలంలోని కొత్తూరు గ్రామ సమీపాన నల్లమల అటవీ ప్రాంతానికి బుధవారం రానున్నారు. ఈ సందర్భంగానైనా సిఎం జగన్ ఆదుకునేందుకు చర్యలు తీసుకుంటారేమోనని ఆశలు పెంచుకున్నారు. వెలిగొండ ప్రాజెక్టు జలాశయంలో (నల్లమల సాగర్) పెద్దారవీడు మండలంలోని సుంకేసుల, కలనూతల, కె నాగులవరం, చింతలముడిపి, గుండంచెర్ల, మార్కాపురం మండలంలోని గొట్టిపడియ, అక్కచెరువుతండా, అర్ధవీడు మండలంలోని లక్ష్మీపురం,



పూర్తయిన వెలిగొండ సొరంగం

కృష్ణానగర్, సాయినగర్, రామలింగేశ్వరపురం గ్రామాలు మునిగిపోనున్నాయి. ఆయా గ్రామాల్లో తొలుత 5,219 మంది నిర్వాసిత కుటుంబాలను గుర్తించారు. 2006లో నిర్వాసితుల సంఖ్య ప్రకారం ప్యాకేజీ, పునరావాసం కల్పించేందుకు గతంలో ప్రభుత్వం చర్యలు తీసుకోగా అక్కడి నిర్వాసితులు వ్యతిరేకించారు. నిర్వాసితుల సంఖ్య ఏటా పెరుగుతోంది. వారందరికీ ఆర్అండ్ఆర్ ప్యాకేజీతో పాటు పునరావాసం కల్పించాలని ఆందోళనలు జరిగాయి. ఈ నేపథ్యంలో 2019 డిసెంబర్ నాటికి 18 ఏళ్లు నిండిన యువతీ యువకులను నిర్వాసిత ప్యాకేజి కింద గుర్తిస్తామని చెప్పారు. దీంతో మరో 2099 మంది నిర్వాసితుల సంఖ్య పెరిగింది. 2019 లెక్కల ప్రకారం నిర్వాసితుల సంఖ్య 7,318కి చేరింది. వీరందరికీ వన్‌టైం సెటిల్‌మెంట్ కింద ఒక్కో నిర్వాసితుడికి రూ.12.50 లక్షలు నగదు ఇచ్చేలా అధికారులు ఒప్పించారు. వన్‌టైం సెటిల్‌మెంట్ కిందకు రాని నిర్వాసితులకు రూ.5.50లక్షలతో పాటు పునరావాస కాలనీల్లో ఐదు సెంట్ల స్థలాన్ని కేటాయిస్తారు. నిర్వాసితుల కోసం మార్కాపురం మండలంలోని గోగులదిన్నె, ఇడుపూరు ఇలాఖాలోని దరిమడుగు సమీపాన, వేములకోట సమీపాన గల కోమటికుంట వద్ద, పెద్దారవీడు మండలంలోని తోకపల్లి గ్రామం వద్ద, బేస్తవారిపేట మండలంలోని ఒందుట్ల వద్ద పునరావాస కాలనీలు ఏర్పాటు చేశారు. ఎంపిక చేసిన కాలనీల్లో మౌలిక వసతులు మాత్రమే కల్పించారు. ఒక్క ఇంటినీ నిర్మించలేదు. ఇంటి నిర్మాణాలకు ప్రభుత్వం చెల్లించే పైకం గిట్టుబాటు కాదనే సాకుతో కాంట్రాక్టర్లు ముందుకు రాలేదని తెలిసింది. శ్రీశైలం జలాశయంలో నీటి మట్టం 820 అడుగులకు పడిపోయింది. వెలిగొండకు నీటిని విడుదల చేయాలంటే 840 అడుగుల నీటి మట్టం అవసరం. సిఎం జగన్ నేటి వెలిగొండ ప్రారంభోత్సవంలో నిర్వాసితులకు ఏ విధంగా న్యాయం చేస్తారో. ఎప్పటిలోగా అనే దానిపై ముంపు గ్రామాల ప్రజలు ఆశతో ఎదురు చూస్తున్నారు. సిఎం జగన్ నిర్వాసితులపై ఎలా స్పందిస్తారో చూడాలి మరి.



ఉపాధి పనులు పరిశీలిస్తున్న పిడి అర్జునరావు

ఉపాధి పనుల పరిశీలన

ప్రజాశక్తి - సంతమాగులూరు

ప్రతి పంచాయితీలో వంద వందమందికి తగ్గకుండా ఉపాధి హామీ పనులు చేపట్టాలని డ్వామా పీడీ బి అర్జునరావు అధికారులను ఆదేశించారు. మండలంలోని వెల్లలచెరువు పంచాయతీలో సేద్యపు నీటి కుంటలో పనిచేస్తున్న ఉపాధి హామీ పనులను మంగళవారం పరిశీలించారు. ఉపాధి హామీ పనులు మొదలైనందున 2024-25 వార్షిక సంవత్సరానికి సంబంధించి 4లక్షల పని దినాలకు ఎస్టిమేషన్ తయారు చేసుకుని సెల్పులో ఉంచుకోవాలని సూచించారు. ఎంపీడీఒ కాశయ్య, ఏపీఒ ఈసీ సురేష్, టిఏలు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో ఉండాలి

ఎంఎల్ఎ కరణం బలరామకృష్ణమూర్తి, వెంకటేష్ బాబు

ప్రజాశక్తి - వేటపాలెం

నియోజకవర్గం ప్రశాంత వాతావరణలో ఉండే విధంగా కృషి చేసేందుకు తోడ్పాటున అందించాలని ఎంఎల్ఎ కరణం బలరామకృష్ణమూర్తి, వైసిపి ఇన్‌ఛార్జి కరణం వెంకటేష్ బాబు కోరారు. మండలంలోని దేశాయిపేట పంచాయితీ పరిధిలో రూ.40లక్షలతో నూతనంగా నిర్మించిన సచివాలయం, రూ.17.50లక్షలతో స్మశాన వాటిక చుట్టు నూతనంగా నిర్మించిన ప్రహరీ, రూ.10.13కోట్లతో గడిచిన ఐదేళ్లలో జరిగిన అభివృద్ధి పనుల శిలాఫలకాలను మంగళవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీఒ రూతమ్మ, పంచాయితీ రాజ్ డిఈ శేషయ్య, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఈ రామ్ కుమార్, వైసిపి మండల అధ్యక్షులు బొడ్డు సుబ్బారావు, సర్పంచ్ కందేటి రమణ, ఉప సర్పంచ్ దంతం వెంకట సుబ్బారావు, జెసిఎస్ మండల ఇంచార్జీ లేళ్ల శ్రీధర్, యూవత అధ్యక్షులు ఆవుల అశోక్, ఆర్‌బికె చైర్మన్ పల్లపోలు శ్రీనివాసరావు, మహిళా అధ్యక్షురాలు సీత మహాలక్ష్మి, ఉపాధ్యక్షులు అందే కృష్ణ, జంగిలి రామారావు, కట్టా గంగయ్య, చల్లా జనార్ధనరావు, కర్ణ లక్షరావు, ప్రుద్వి చంద్రమోహన్, బొల్లాపల్లి బెంజీమన్, వేటగిరి సంజీవరావు, కర్ణ ప్రసాద్, కట్టా జార్జ్ సామ్యేల్, షేక్ ఖాదర్, దంతం హనుమంతు, బండికళ్ళ నరేష్, జమ్మి ప్రసాదరెడ్డి, షేక్ అజిజుల్లా, బుర్ల శివ, షేక్ హౌలీ, షేక్ సాలేహ, బుద్ధి రవి, ఎపిఎం శ్రీనివాసులు పాల్గొన్నారు.



సచివాలయం ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ కరణం బలరాం



సభలో ఎంపి మోపిదేవి, వైసిపి ఇన్‌ఛార్జి ఈపూరు గణేష్

వైసిపి పాలనలోనే సంక్షేమం

ప్రజాశక్తి - నిజాంపట్నం

వైసిపి పాలనలోనే సంక్షేమ పథకాలు లబ్దిదారుల ఇళ్లకు చేరాయని, రానున్న ఎన్నికల్లో వైసిపిని మరోసారి ఆదరించాలని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ రావు, వైసిపి ఇన్‌ఛార్జి ఈపూరు గణేష్ కోరారు. ఈనెల 10న జరగనున్న సిద్ధం సభకు హాజరు కావాలని కోరారు. బూత్ కన్వీనర్లు, కార్యకర్తలు, వాలంటీర్లతో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో జిడిసిసి డైరెక్టర్ నల్లపాటి రామయ్య, నిజాంపట్నం సోసైటీ ప్రెసిడెంట్ మరకా శ్రీనివాసరావు, ప్రసాదం వాసుదేవా, వైసిపి నాయకులు మదన్మోహన్ పాల్గొన్నారు.



సమావేశంలో వైసిపి ఇన్‌ఛార్జి యడం బాలాజీ

పర్చూరు : సిద్దం సభ ఏర్పాట్లపై వైసిపి నియోజకవర్గ ఇన్‌చార్జి యడం బాలాజీ మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈనెల 10న మేదరమెట్లలో జరిగే సిద్ధం బహిరంగ సభకు 20వేలపైగా జన సమీకరణ చేయాలని కార్యకర్తలను కోరారు. స్థానిక వైసిపి కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసిపీ పాలనలో సంక్షేమ పథకాలన్ని ఇంటివద్దకే రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో కారంచేడు జెడ్పిటిసి యార్లగడ్డ రజని, ఎంపిపి నీరుకట్టు వాసుబాబు, పర్చూరు ఎంపిపి మేకా ఆనందకుమారి, వైస్ ఎంపిపి పాలేరు వీరయ్య, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ బాబుల్లా, కోటా హరిబాబు, పఠాన్ కాలేష, బండారు ప్రభాకర్, దండా చౌదరి, బండి నాగేంద్రం, గోరంట్ల శివకుమారి, తులసి నాగమణి, తులసి శివనాగేశ్వరరావు, గాజుల రమేష్, భాగ్యరావు, పేరం సుబ్బారావు, దాసరి వెంకటరావు, కంచెనపల్లి రమేష్, గాదె సురేష్, జంగా అనిల్, ఆకుల హేమంత్, కూరాకుల ఇస్సాకు, జూపూడి రోశయ్య, వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.



టిడిపిలో చేరిన వారితో డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి

టిడిపిలో చేరిక

ప్రజాశక్తి -కనిగిరి

మండలంలోని తుమ్మకుంటకు చెందిన 36 కుటుంబాలు వైసిపిని వీడి టిడిపిలో చేరినట్లు టిడిపి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహరెడ్డి తెలిపారు. గ్రామంలో మన ఊరు, మన ఉగ్ర కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించిన సందర్భంగా టిడిపిలో చేరారు. మహిళలు హారతులతో ఘన స్వాగతం పలికారు. టిడిపిలో చేరిన వారికి ఆయన పసుపు కండువాలు కప్పి స్వాగతం పలికారు. టిడిపి విజయంతోనే కనిగిరి ప్రాంతం అభివృద్ధి చెందుతుందని అన్నారు. వైసిపి అరాచక పాలన పట్ల ప్రజలు విసుగు చెందారని అన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు నంబల వెంకటేశ్వర్లు, కన్వీనర్ పిచ్చాల శ్రీనివాసరెడ్డి, టిడిపి నాయకులు నంబల కొండయ్య, షేక్ బుడే సాహెబ్ పాల్గొన్నారు.

సమానత్వం సాధించడమే లక్ష్యం

ఐద్వా రాష్ట్ర కార్యదర్శి రమాదేవి

ప్రజాశక్తి-కొల్లూరు

హింస లేని సమాజం కోసం, సమాన హక్కుల సాధన కోసం ఉద్యమిస్తూ మహిళలు ముందుకు సాగాలని ఐద్వా రాష్ట్ర కార్యదర్శి రమాదేవి తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కొల్లూరులోని ప్రజాసంఘాల కార్యాలయంలో మంగళవారం ఐద్వా ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా డి.రమాదేవి మాట్లాడుతూ సాధించిన హక్కులను, చట్టాలను నిలబెట్టుకుంటూ సమానత్వ సాధన కోసం ఉద్యమించడమే నేడు మహిళల ముందున్న కర్తవ్యమన్నారు. మన దేశంలో ఆధునిక భావాలను పుణికిపుచ్చుకున్న అనేక మంది పురుషులు, మహిళలు స్వాతంత్ర్యోద్యమ కాలంలోనే సమానత్వం భావాలను ప్రచారం చేశారని తెలిపారు. అరెస్టులు, జైళ్లను ఎదుర్కొని సమాన హక్కుల కోసం ఉద్యమాలు చేశారని వివరించారు. సమాన పనికి సమాన వేతనం పురుషులతో సమానంగా మహిళలకు కూడా ఇవ్వాలని కోరారు. గురజాడ అప్పారావు చెప్పినట్లు మహిళల శక్తి సామర్థ్యాలు వంటింట్లో ఆవిరై పోతున్నాయని, అందువల్ల ప్రతి మహిళ అన్నింట్లోనూ ముందుండాలని కోరారు అంతర్జాతీయ మహిళా దినోత్సవం 1911లో జర్మనీ ఆస్ట్రియా దేశంలో మొట్టమొదట ప్రారంభమైందని ఆ సమావేశానికి 10 లక్షల మంది మహిళలు హాజరయ్యారని తెలిపారు. పూర్వకాలంలో కొన్ని దేశాల్లో మహిళలకు ఓటు హక్కు కూడా లేదని అందరూ సమిష్టిగా పోరాడి ఓటు హక్కు సాధించుకున్నారని చెప్పారు. సమాజంలో నేటికీ కొనసాగుతున్న సాంప్రదాయాలపై సమైక్యంగా ఉద్యమిద్దామని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.రమాదేవిని మహిళలు శాలువా కప్పి సన్మానించారు. అన్ని శాఖల అధికారులను శాలువాలతో సత్కరించారు. సమావేశానికి అంగన్‌వాడీ టీచర్ కాశీవిశాలాక్షి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్లు నగరాజకుమారి, విజయలక్ష్మి, డాక్టర్ సంధ్య, పంచాయతీ వర్కర్స్ బల్ల విజయ, ఆదిలక్ష్మి, సిపిఎం నాయకులు టి.కృష్ణమోహన్, వేములపల్లి వెంకట రామయ్య, బొనిగల సుబ్బారావు, యుటిఎఫ్ నాయకులు పరిశుద్ధ రావు పాల్గొన్నారు


రమాదేవిని సత్కరిస్తున్న మహిళలు

7న మహిళా దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళాభ్యుదయ సమితి, నరసం (నవ్యాంధ్ర రాష్ట్ర రచయిత్రుల సంఘం) సంయుక్త ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఈనెల 7న ఉదయం 10.30 గంటలకు జరుగుతాయని నరసం రాష్ట్ర గౌరవాధ్యక్షురాలు తేళ్ళ అరుణ తెలిపారు. వైద్యరంగం నుంచి ప్రముఖ వైద్యురాలు మండువ కమల, విద్యారంగం నుంచి నారాయణ సంస్థల అధినేత సౌజన్య, కళారంగం నుంచి ప్రముఖ గాయని శైలజను సన్మానించనున్నట్లు ఆమె వెల్లడించారు. మహిళలంతా ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

తప్పుడు ప్రచారాలను నమ్మొద్దు

- ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి
- గ్లోబల్స్ ప్రచారాన్ని పట్టించుకోవాల్సిన పనిలేదు: చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి
- ఒంగోలులో ఇళ్ల పట్టాలు పంపిణీ

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

తనపై జరుగుతున్న తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని, పార్టీకి ద్రోహం చేస్తే తల్లిపాలు తాగి తల్లి రొమ్ము గుద్దినట్లేనని మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి అన్నారు. ఒంగోలు ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా మాగుంట శ్రీనివాసరెడ్డిని గెలిపించాలని తాను చెప్పినట్లు జరుగుతున్న ప్రచారాన్ని ఆయన ఖండించారు. మంగళవారం నగరంలోని 1, 2, 8, 27, 10, 21, 28, 29 డివిజన్‌లలో పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. రెండో డివిజన్ ముక్తినూతలపాడులో ఏర్పాటుచేసిన ఇళ్ల పట్టాల పంపిణి కార్యక్రమంలో వైసిపి రీజనల్ కో ఆర్డినేటర్, చంద్రగిరి ఎమ్మెల్యే చేవిరెడ్డి భాస్కర్‌రెడ్డితో కలిసి బాలినేని శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలినేని శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఎవరో పేరు లేని వ్యక్తి తప్పుడు ప్రచారం చేసేందుకు కరపత్రం వేస్తే వాటిని పత్రికలు కూడా ప్రచారం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తాను క్రాస్ ఓటింగ్ చేయించాలని చూస్తున్నానని చెబుతున్నారని, పార్టీలో ఉంటూ ప్రాణం పోయినా తాను అలాంటి పని చేయనని చెప్పారు. పార్టీనే తనకు ముఖ్యమని చెప్పారు. ఎమ్మెల్యేగా తనకు మద్దతు తెలిపేవారు చేవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి కూడా ఎంపీగా ఓటు వేసి మద్దతు తెలపాలని అన్నారు. రానున్న ఎన్నికల్లో చెవిరెడ్డికి, తనకు ఓట్లు వేయించే బాధ్యతను కార్యకర్తలు తీసుకోవాలని కోరారు. ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా చెవిరెడ్డిని గెలిపించాలని కోరారు. ఎంపీగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి అత్యధిక మెజారిటీతో ఒంగోలు పార్లమెంటులో గెలవడం ఖాయమని వ్యాఖ్యానించారు. చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ గ్లోబల్స్ ప్రచారాన్ని నమ్మాల్సిన పనిలేదన్నారు. తాను, బాలినేని శ్రీనివాసరెడ్డి వైసిపి పెట్టినప్పటి నుంచి ఉన్నామని చెప్పారు. పార్టీనే తమకు ముఖ్యమన్నారు. కార్యక్రమాలలో ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి సతీమణి శచిదేవి, నగర మేయర్ గంగాడ సుజాత, కమిషనర్ ఎం జస్వంతరావు, వైసిపి ఒంగోలు మండల కన్వీనర్ రాయపాటి అంకయ్య, నగర కన్వీనర్ కటారి శంకర్, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న బాలినేని శ్రీనివాసరెడ్డి

షాదీఖానా నిర్మించింది తామే: బాలినేని

ఒంగోలులో షాదీఖానా నిర్మాణానికి శ్రీకారం చుట్టిందని అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి అని, ఇప్పుడు పూర్తి చేసింది కూడా వైసిపి ప్రభుత్వమేనని మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి అన్నారు. ఒంగోలులోని ఊరచెరువులో ఉన్న ముస్లింల షాదీఖానా పైన రెండో అంతస్తు ప్రారంభోత్సవ కార్యక్రమం మంగళవారం జరిగింది. షాధీఖానాను ప్రారంభించిన అనంతరం అక్కడ ముస్లింలు ఏర్పాటు చేసిన సభలో బాలినేని శ్రీనివాసరెడ్డి మాట్లాడారు. అప్పట్లో రాజశేఖరరెడ్డి షాధీఖానా నిర్మాణం కోసం ఊరచెరువులో స్థలం కేటాయించి, రూ.కోటి నిధులు ఇచ్చారని తెలిపారు. వైఎస్ఆర్ మరణం తరువాత టిడిపి అధికారంలోకి వచ్చాక కోటిన్నర వరకు ఖర్చు చేసి, మొండి గోడల మీదనే గతంలో ప్రారంభోత్సవం చేశారని తెలిపారు. ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు అప్పట్లో వారు అలా చేయడం జరిగిందన్నారు. తరువాత వైసిపి ప్రభుత్వంలో తాను ఎమ్మెల్యేగా గెలిచాక దాదాపు మూడున్నర కోట్ల రూపాయలతో పనులు చేసి, షాధీఖానా రెండో అంతస్తు నిర్మాణంతోపాటు అన్ని రకాల వసతులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మొత్తంగా నాలుగున్నర కోట్ల వరకు తాను షాధీఖానా కోసం నిధులు ఖర్చు చేయించడం జరిగిందన్నారు. తాము ఇంత కష్టపడి షాదీఖానాను వినియోగంలోకి తెస్తే షాధీఖానా నిర్మాణం ఘనత టిడిపిది అని వారు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. టిడిపి హయాంలో షాదీఖానా నిర్మాణం పూర్తి అయితే వారు ఒక్క జంటకైనా అందులో ఎందుకు షాదీ జరిపించలేకపోయారని ప్రశ్నించారు. కరోనా కాలంలో ముస్లింలకు తాను అండగా నిలవడం జరిగిందన్నారు. రానున్న ఎన్నికల్లో ఒంగోలు ఎమ్మెల్యేగా తనను, ఎంపీ అభ్యర్థిగా చెవిరెడ్డి బాస్కర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. చంద్ర గిరి ఎమ్మెల్యే, వైసిపి రీజనల్ కో ఆర్డినేటర్ చెవి రెడ్డి బాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ జగన్‌మోహన్ రెడ్డి ముస్లింలకు ఎప్పుడు అండగా ఉంటున్నారని చెప్పారు. కార్యక్రమంలో పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

దళితులను దగా చేస్తున్న జగన్

- నమ్మి కొండపి ప్రజలు మోసపోవద్దు - టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య

ప్రజాశక్తి-శింగరాయకొండ

జగన్మోహన్‌రెడ్డి దళిత ద్రోహి అని, దళితులను దగా చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య అన్నారు. మంగళవారం నాడు శింగరాయ కొండలో కొండపి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ విస్తత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కొండేపి శాసనసభ్యులు డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అధ్యక్షత వహించారు. సభలో టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ఎంతో మంది దళితులు ప్రాణాలు కోల్పోయారన్నారు. ప్రతి కార్యకర్త కొండేపిలో సీరియస్‌గా తీసుకొని అలాంటి వ్యక్తిని తరిమి కొట్టాలన్నారు. ఇక్కడికి వచ్చిన మంత్రి ఆదిమూలపు సురేష్ ఏ రోజైనా ముఖ్యమంత్రి పక్కన కూర్చుని మాట్లాడారా.? అని ప్రశ్నించారు. చంద్రబాబునాయుడు పక్కన ప్రతిరోజూ తాను పక్కనే కూర్చొని మాట్లాడుతున్నానని, అదే తెలుగుదేశం పార్టీలో దళితులకు ఇస్తున్న మంచి స్థానం అని పేర్కొన్నారు. సురేష్‌కు దళితులు ఓట్లు వేయవద్దని అన్నారు. టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ శాసనమండలి చైర్మన్ షేక్ షరీఫ్ మాట్లాడుతూ దామచర్ల ఆంజనేయులు హయాం నుంచి కొండేపి టిడిపికి కంచుకోటని, అలాంటి కంచుకోటను కాపాడాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. జన సేన-తెలుగుదేశం పొత్తుతో రాష్ట్రంలో మంచే జరుగుతుందని వివరించారు. శాసనమండలి సభ్యులు రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్‌లో కాపురాలు ఉండే మంత్రులకి ఓట్లు వేస్తారా లేక కొండపి నియోజకవర్గంలో అందు బాటులో ఉండే డాక్టర్ స్వామికి ఓట్లు వేస్తారా.? అనేది ప్రజలు ఆలోచించుకోవాలన్నారు. కనిగిరి మాజీ శాసనసభ్యులు డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఓటూ చాలా కీలకమని, ప్రతి కార్యకర్త ఓటర్ లిస్ట్ తీసుకొని పరిశీలించుకోవాలన్నారు. కార్యక్రమం లో సంతనూతలపాడు మాజీ శాసనసభ్యులు బిఎన్.విజయ్‌కుమార్, జనసేన కొండపి ఇన్చార్జి మనోజ్ కొండపి నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు హాజరయ్యారు.


మాట్లాడుతున్న వర్ల రామయ్య